VISALAANDHRA, VIJAYAWADA -4 Phone 376 • • • Regd No. H-203

విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15.50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2:65	2 90

సంపుటి 14 సంచిక 340] విజయవాడ • 25-2-1965 గురువారం [6 పేజీలు 8 పై

కుష్ఠు సమస్త మేహ వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
శ్రీ లెప్రిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథరత్నమును గుప్త
అమర జ్యోతి ప్రొడక్ట్స్ మారాపురం. కర్నూలు జిల్లా.

అమ్మకంపన్ను, వినోదంపన్ను రేట్లు హెచ్చింపుకు ప్రభుత్వ నిర్ణయం

1965-66 కు. 6 కోట్ల 70 లక్షల లోటు బడ్జెట్ సమర్పిస్తూ ఆర్థిక మంత్రి చెన్నారెడ్డి వెల్లడి

ఆంధ్ర ప్రాంతంలో చెరుకు భూములపై శిస్తు పెంచనున్నట్లు కూడా ప్రకటన

('విశాలాంధ్ర' ప్రత్యేక విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24

నేటి మధ్యాహ్నం ప్రదేశ్ శాసనసభలో ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి 1965-66 సంవత్సరానికి, 6 కోట్ల 70 లక్షల రూ॥ లోటు బడ్జెట్ ప్రవేశపెట్టారు.

తెలంగాణా ప్రాంతాలో ముసిసిపాలిటీలన్ని 1965 ఏప్రిల్ నుండి అక్ట్రాయ్ పన్నురద్దు చేయాలని ప్రభుత్వం సూచించింది. ఈ లోటును పూడ్చుటానికంటు అమ్మకం పన్ను, వినోదం పన్ను రేట్లను ప్రభుత్వం పెంచటానికి నిశ్చయించింది. ఆంధ్ర ప్రాంతంలో చెరుకు పండించేభూములపైశిస్తు పెంచనున్నట్లుకూడా ఆర్థికమంత్రిప్రకటించారు.

ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో వినోదపు పన్ను 20 నుండి 33⅓ శాతం వరకూనూ, తెలంగాణా ప్రాంతంలో 16⅔ శాతం నుండి 25 శాతంవరకూ ఉన్నది. ఈ రేట్లను పెంచుతామని ఇందుకవసరమైన శాసనాన్ని త్వరలో ప్రవేశ పెడతామని ఆర్థిక మంత్రి తెలియజేశారు.

తెలంగాణా ప్రాంతంలో చెరుకుభూములపై పన్నుకంటె ఆంధ్రప్రాంతం చెరుకుభూములపై పన్ను తక్కువగా ఉన్నదని, కమక రెంటిని సమానం చేసేందుకుగాను, ఆంధ్ర ప్రాంతంలో పన్నును పెంచుతామని కూడామంత్రిఅన్నారు.

ఆర్థికమంత్రి తన బడ్జెటు ప్రసంగంలో ఇలా తెలియజేశారు.

1965 - 66 సంవత్సరపు బడ్జెట్ అందనాలను శాసనసభ ఆమోదానికై సమర్పిస్తున్నాను. బడ్జెట్ వివరాలను (ప్రస్తావించదగినవి) ముందు నేను స్థూలంగా పండిత జవహర్‌లాల్ నెహ్రూ దివ్యస్మృతి అంజలి ఘటిస్తున్నాను.

ఇక, 1965-66 తో మూడవ ప్రణాళిక చివరి సంవత్సరం ముగింపుకు వస్తుంది అంతేకాదు మరొక విధంగా. అంతకన్న సాహసోపేతమైన నాలవ ప్రణాళిక ప్రారంభానికి అది ఒక మెట్టులాంటిది. వచ్చే సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలను వివరించేముందు ఆర్థిక పరిస్థితి గురించి, మూడవ ప్రణాళిక పురోగతిని గురించి, ముఖ్యంగా రాష్ట్రపు ఆర్థిక వనరులపై దాని ప్రభావం గురించి సంగ్రహంగా సమీక్షిస్తాను.

ఆర్థిక పరిస్థితి: 1964 సంవత్సరంలో మొత్తంమీద సాధారణ ఆర్థికపరిస్థితి స్థిమితంగా వుందనే చెప్పాలి. చివరి నెలల్లో ధరల పెరుగుదలవలన కొంత విరుద్ధాభిప్రాయం కలిగినా, మొత్తంమీద ఈ సంవత్సరం ఆర్థికంగా సవ్యంగానే సాగిపోయింది. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి 5.10 పాయింట్లు పెరిగింది పరిశ్రమల రంగంలో 14 పాయింట్లు పెరిగింది. ఉత్పత్తి పెరిగినప్పటికి ధరలు పెరిగినై. ధరలు అనేక కారణాల వల్ల పెరిగినై. ఇవి ఆర్థికమైనవిగాని— సంస్థలవల్ల కలిగినవిగాని, ఈ ధరల సమస్యను కేవలం ఒక ఆంధ్రప్రదేశ్ కే గాక మొత్తం దేశంలోని ఆర్థిక పరిస్థితికి సంబంధించిన విషయంగా గుర్తించుకోవాలి

వరదబాధితులకు తగిన సహాయం కోసమూ, చెరువులకు, రోడ్లకు, కాలువలవెగైరాల నష్టాలలో మరమ్మతులకోసం ప్రభుత్వం రూ. 4.7 కోట్లు ఇవ్వ అయ్యే సమయాలను మంజూరుచేసింది. ఇందులో సగం ఈ యేడాది అర్చు అవుతోంది. మిగతా మొత్తానికి వచ్చే యేడాది బడ్జెటులో కేటాయింపు చేయబడింది

ఆహారపరిస్థితి: ఆహారపు కొరతవలన, ముఖ్యమైన ఆహారపదార్థాల ధరల పెరుగుదలవలన ఇటీవల దేశం ఎంతో ఆందోళన చెందింది. ఈ పరిస్థితి అనేక కారణాల వలన దాపురించింది. వాతావరణపరిస్థితి ప్రతికూలంగా వుండటం, వర్తకులు, ఉత్పత్తిదారులు దొంగదాటుగా ధాన్యాలను నిల్వచేయటం, అలాగే కొందరు వినియోగదార్లుకూడా నిల్వ చేయటం. ఇలాంటి కారణాల మూలంగా ఏర్పడిన పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాయకష్టులా కడుపునిండటానికి ప్రయత్నిస్తూనే వున్నాయి. ఆహారధాన్యాలను ముఖ్యంగా పరిధాన్యాన్ని, బియ్యాన్ని దాటుగా నిలవచేయటం, అక్రమధరలకు అమ్మటం— వీటిని నివారించటానికై ప్రభుత్వం తీసుకున్న తర్వాత గౌరవ సభ్యులకు తెలుసు. ఒక ప్రక్కన ప్రభుత్వం ఉత్పత్తిదార్లకు కనీసమైన వరవధర లభించేటట్టు చూడాలి మరొక ప్రక్కన వినియోగదార్లకు కూడా ధరలు సరసంగా, సమంజసంగా వుండేటట్టు చూడాలి, ఇలాంటి పరిస్థితులు ఏర్పడినపుడల్లా, తమ అదను చూసుకొని స్వప్రయోజనాలను సాధించుకోవాలని కొనేవారు మన సంఘంలో దురదృష్టవశాత్తు వున్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకిని తీసుకుంటున్న తర్వాత ఫలితంగా పరిస్థితి మెరుగు పడుతోంది. మన రాష్ట్రం ఆహారధాన్యాల విషయంలో తరుగు రాష్ట్రంకాదు, మనకు కావలసినదానికన్న అదనంగా పండించుకో గలుగుతున్నాం. అందుకే సుమారు 7½ లక్షల టన్నుల బియ్యాన్ని నేకరించి, ఎగుమతి చేయటానికి సంకల్పించాం. కాగా స్థానిక అవసరాలదృష్ట్యా సుమారు 2½ లక్షల టన్నుల బియ్యాన్ని అత్యవసర సమయాల్లో ఉపయోగపడేందుకై నిలవచేయటానికి కూడా నిర్ణయించాం. చిన్న నీటిపారు పథకాలు, భూపాల సంరక్షణ పథకాలకు ఇంకెక్కువ ధనాన్ని సమకూర్చేందుకై ఈ మొత్తాన్ని తర్వాత రూ. 312.66 కోట్లకు పెంచటం జరిగింది. ప్రణాళిక మొదటి మూడుసంవత్సరాల్లో జరిగిన నికర అర్చు రూ. 165.45 కోట్లదాకా ఉండవచ్చు, అంటే మిగతా రెండు సంవత్సరాల్లో రు. 147.21 కోట్లకు అర్చుచేయవలసివుంటుంది.

1964 65 సంవత్సరపు వార్షిక ప్రణాళికలో రు. 72.54 కోట్లు కేటాయింపు జరిగింది. కొన్నిముఖ్య ప్రాజెక్టుల విషయంలో పనివేగాన్ని మందగించకుండా వుంచేందుకుగాను ఈ మొత్తాన్ని రూ. 79 48 కోట్లకు పెంచాలని నిర్ణయించటం జరిగింది. నాగార్జునసాగర ప్రాజెక్టుకు అదనంగా రూ. 4 కోట్లు, తుంగభద్ర ఎగువకాలవ ప్రాజెక్టుకు రూ. 1.50 కోట్లు, వ్యవసాయ కార్యక్రమాలకు రూ. 1.44 కోట్లు. ఇక 1965-66 విషయంలో రూ. 100.33 కోట్లను అర్చుపెట్టాలని ఉద్దేశించాం. ఇందులో మొదట్లో నిర్దేశించిన మొత్తం రూ. 81 15 కోట్లు, పోతే మిగిలిన రూ. 19.18 కోట్లు ఈ క్రింది వద్దుల ప్రకారం ఆయా రంగాల్లో అవసరం అయ్యే అర్చు చేయటానికి. లేదా పనివేగాన్ని తీవ్రం చేయటానికి వినియోగం అవుతుంది.

(రూ. కోట్లు)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు	9,00
నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతపు అభివృద్ధి	1.05
తుంగభద్ర ఎగువ కాలవ	1,78
శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు	4,90
ఎగువపీలేరుతర్మల్ పథకం-మొదటిదశ	1,00
కొత్తగూడెం థర్మల్ పథకం-మొదటి దశ	2 40

ఇలా త్వరితం చేయబడుతున్న వినియోగాల అవసరకతను ప్రణాళికాసమితి, కేంద్ర ప్రభుత్వం అంగీకరించినై. ఇందుకవసరమైన అదనపు మొత్తాలను ప్రణాళికాసమితి, కేంద్ర ప్రభుత్వం సమకూర్చగలవని ఆశిస్తున్నాం.

మన మూడవ ప్రణాళిక మొత్తం ఈ విధంగా రూ. 345 26 కోట్లు వుంటుంది. మొదట్లో అనుకున్నది రూ 305 కోట్లు మొదటి కేటాయింపులు వాటి సవరింపులు, ముఖ్యమైన వద్దుల క్రింద వినియోగపు అభివృద్ధి ఈ దిగువ ఉదహరించబడినై

(రూ. కోట్లు)

అభివృద్ధి వద్దు	సవరించిన మూడవ ప్రణాళిక కేటాయింపు	అర్చు 1961-62	62-63	63-64	1964-65 సవరించిన వినియోగం	1965-66 వినియోగం	అయిదు సంవత్సరాల మొత్తం (3 నుంచి 7 దాకా)
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
వ్యవసాయ కార్యక్రమాలు సహకారం	51,16	4.73	6,96	10,51	13,60	16 05	51,85
సామాజిక వికాసం	28,77	4,62	5 64	5,51	5 97	7,04	28,78
నీటిపారు	75 33	14 89	13,98	15,32	20 06	26 24	90,99
విద్యుచ్ఛక్తి	78,81	12,48	11,33	16,28	19 65	27,70	87,49
పరిశ్రమలు, ఖనిజపరిశ్రమలు రవాణా, రోడ్డు	16 72	2,65	3.07	3,00	3.21	3,69	15,62
సౌకర్యాలు	13,24	2,99	3,16	2,54	3,93	4.14	16,76
పాంపిక వసతులు	46,58	7,12	7,77	9,60	12,55	14,34	51,38
అవీ, ఇవీ	2,05	0,21	0,28	0,36	0 51	0,54	1,90
మొత్తం	312,66	49,69	52,19	63,57	79,48	100,38	345 26

అయితే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాల అర్చులో కేంద్రం భరించే భాగాన్ని ఈ మొత్తాల్లో చేర్చలేదు. అలాగే నాలవ ప్రణాళిక పథకాల విషయమై ముందుగా జరిపే కార్యకలాపాలకై కావలసిన మొత్తాలను కూడా ఇందులో చేర్చలేదు. ఇందుకంటే ఇందుకు సంబంధించిన విషయాలను గురించి ప్రణాళికా సమితితో, కేంద్ర ప్రభుత్వంతో ఇంకా చర్చలు జరుగుతూనేవున్నాయి.

మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రభావపు ప్రత్యేక పరిణామం రాష్ట్రపు రినిన్యూ అర్చు 1960 - 61 లోని రూ. 84.96 కోట్లనుంచి 1965-66 లో రూ 161 23 కోట్లకు పెరిగింది, అంటే పెరుగుదల 100 శాతం సుమారు 90 వాతం ఉన్నదన్నమాట. వివరాలు

అంటే రాష్ట్రపు రినిన్యూలు కూడా 1960-61 లోని రూ 85 29 కోట్లనుంచి 1965-66 లో రూ. 154 53 కోట్లకు పెరిగినై, వివరాలు:

1963-64, 1964-65 సంవత్సరాలలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా వున్నదీ క్లుప్తంగా నూచించి, తర్వాత సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలను గురించి వివరిస్తాను.

1963-64 లెక్కలు

1963-64 సంవత్సరపు రినిన్యూవసూళ్ళు రు 136.36 కోట్లు. రినిన్యూఖర్చు రు 125 71 కోట్లు, అంటే మిగులు రు 10.65 కోట్లు అన్నమాట. 1963-64 లో పెట్టుబడి విభాగం రు 33 78 కోట్లు, కాగా 1964 మార్చి ఆఖరుకు (ఎర్లీ డెత్) ప్రణాళికా ఋణం రు 324.25 కోట్లు వున్నది. ఏడాది మొదట్లో ఈ మొత్తం రు 290.71 కోట్లు. డిపాజిట్లు, అప్పులు, అడ్వాన్సులు మిగతా అప్పు పద్దుల క్రింద రాబడి, వ్యయం పరిణామ నికరవ్యయం రు 7 90 కోట్లు వున్నది. ఈ వ్యవహారాలన్నిటి పరిణామ ఈ సంవత్సరం రు 7.97 కోట్ల మిగులుతో ముగిసింది.

1964-65 సవరించిన అంచనాలు

మొదటి అందనాల మొత్తం రూ. 136 కోట్లు, కాగా రినిన్యూ వసూళ్ళు సవరించిన అందనాల ప్రకారం. ఇవ్వబడి మొత్తం రూ. 142 99 కోట్లు ఉన్నది. ఈ రూ 6.99 కోట్ల పెరుగుదల ప్రధానంగా ఈ క్రింది అంశాల విషయంలో జరిగింది.

(రూ. కోట్లు.)

అదాయపు పన్ను	1.19
మోటారు బండ్లపై పన్ను	1 30
అమ్మకపు పన్ను	1,50
వడ్డీ	0,82
స్టాంపులు	0 31
మిగతా అంశాలు	1,57
మొత్తం	6,69

1964-65 బడ్జెట్ అందనాలలో రూ 135.88 కోట్ల రినిన్యూ అర్చుకు కేటాయింపు చేయబడింది. ఇందులో రూ 26 56 కోట్లు ప్రణాళికలోని అభివృద్ధి పథకాలకై ప్రత్యేకించబడినై. సవరించిన అందనాల ప్రకారం ఇవ్వబడు మొత్తం అర్చు రూ. 150.23 కోట్లుపుంటుంది అంటే పెరుగుదల రూ. 14 37 కోట్లు. ఈ దిగువ పేర్కొన్న వద్దుల క్రింద జరిగిన పెరుగుదల తరుగుదల ఇందుకు కారణం. వివరాలు:

1964 ఏప్రిల్ నెలలోనూ, మళ్ళీ అక్టోబర్ నెలలోనూ యన్. జి. ఓ. లకు కరువు భత్యాన్ని పెంచినందు వలన. 1964-65 రినిన్యూ అందనాలకు కొంతవత్తిడి కలిగింది. ఈ కరువుభత్యం పెరుగుదలవలన ఈ సంవత్సరం రూ. 4 కోట్లు అర్చు జరిగింది. కాగా వరదబాధితుల సహాయార్థం కేంద్రప్రభుత్వం సహాయం లభించేలోపు పెంచవే రూ 2 19 కోట్లను సమకూర్చవలసి వచ్చింది. ఈ వద్దులన్నీపోను మొత్తం రూ. 15 లక్షలు మిగులు వుంటుందనుకొన్న సంవత్సరం ఇవ్వరు రూ 7 54 కోట్ల రినిన్యూ తరుగుతో ముగుస్తుందని అనుకుంటున్నాం.

పెట్టుబడివినియోగం: 1964 65 బడ్జెట్‌లో పెట్టుబడి వినియోగానికి రూ 34 89 కోట్లు కేటాయిందబడినై. కాని సవరించిన అందనాల ప్రకారం ఇవ్వరు ఇది రూ. 44.17 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదల క్రింది విధంగా జరిగింది.

(రూ కోట్లు)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు	4 00
తుంగభద్ర ఎగువకాల్వ	1.50
కంటిన్జెన్సీ నిధిక్రింద ప్రతిపాదించబడిన పెరుగుదల విషయమై లెక్కల వద్దుదాటు	2 00
4 మిగతాని	1.78

ప్రణాళికేతర ప్రణాళిక క్రింద వసూళ్ళు, సంవత్సరాల ఫలితంగా సంవత్సరాంతాన వికరపు పెరుగుదల గత సంవత్సరపు ఇదే సమయంలోకన్న రూ 44.18 కోట్లు ఉన్నది.

1965-66 బడ్జెట్ అంచనాలు

ఇక 1965-66 బడ్జెట్ ప్రతిపాదనలను ప్రస్తావిస్తాను.

రినిన్యూ వసూళ్ళు: 1965-66 బడ్జెట్ అందనాల ప్రకారం మొత్తం రినిన్యూ రూ. 154.93 కోట్లు వుంటుంది. 1964-65 సవరించిన అందనాల ప్రకారం మొత్తం రూ. 142.99 కోట్లు. అంటే పెరుగుదల రూ. 11.84 కోట్లు ఈ క్రింది వద్దుల క్రింద పెరుగుదల జరిగింది:-

(రు కోట్లు)

రాష్ట్ర ఎక్సైజు సుంకాలు	0.63
మోటారు వాహనాలపై పన్నులు	0,40
అమ్మకపు పన్ను	1 50
వడ్డీ	2 51
యూనియన్ ఎక్సైజు సుంకాలు	1 09
కేంద్రంనుంచి సహాయపు గ్రాంటు	5.26
ఇతర అంశాలు	0 45
మొత్తం	11.84

రినిన్యూఅర్చు: అర్చు బడ్జెటులో రినిన్యూ

(మిగతా 3 వ పేజీలో)

1965-66 బడ్జెట్ అంచనాలు

(రు కోట్లలో)

ఎ. రినెన్యూ భాగం		
1 అదాయం	....	154 53
2. అర్చు	....	161 23
3. లోటు	....	6,70
బి. పెట్టుబడి భాగం		
1 అర్చు	....	55 72
2. ప్రభుత్వ రుణం		
ఎ. అదాయం	....	94 87
బి. అర్చు	....	30 52
సి. మిగులు	....	63 85

"నిరాశాజనకం"

బడ్జెట్‌పై అన్ని ప్రతిపక్షాల వ్యాఖ్యలు:

కొత్తపన్నులను ప్రజలువ్యతిరేకిస్తారని శ్రీ పిల్లలమర్రి హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 24

ఈ బడ్జెట్ ప్రతిపాదనలు నిరాశాజనకంగానూ, విరుద్ధాభిప్రాయపూరితంగానూ ఉన్నాయన్న అభిప్రాయాన్ని దాదాపు ప్రతిపక్షాల నాయకులందరూ వ్యక్తీకరించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు బడ్జెట్‌పై వ్యాఖ్యానిస్తూ చెరకుపండే ప్రాంతాలలో భూమిశిస్తు హెచ్చింపునూ, వినోదపుపన్ను హెచ్చింపు, అమ్మకపుపన్నుపై ఎలాటి నిర్ధారణ విధించినా ప్రజానీకం వ్యతిరేకిస్తుందని స్పష్టీకరించారు.

ఇరవై రెండుమంది శాసనసభ్యులను భారత రక్షణ నిబంధనలక్రింద నిర్బంధించడానికి వ్యతిరేకంగా అర్థికమంత్రి నిరసన తెల్పకపోవడం విచారకరమన్నారు.

పోలీసు అతిశయాలనూ ప్రదేశ్ పెట్టుబడులో భారత ప్రభుత్వం తీసుకొన్న తొందరపాటు చర్యలకు వ్యతిరేకంగా రాష్ట్రప్రభుత్వం నిరసన తెలిపి ఉండాల్సిందని తాము భావిస్తున్నామన్నారు.

గోదావరిపథకపై బ్యారేజి, రైల్వేలైన్లపై ప్రస్తావన బడ్జెట్ ప్రతిపాదనలో లేకపోవడం ఆంధ్రప్రజానీకానికి నిరుత్సాహం కలిగిస్తుందన్నారు.

అలానే గుంతకల్, వాల్తేరు డివిజన్లను కొత్తరైల్వే మండలంలో చేర్చక పోవడాన్ని ప్రస్తావించక పోవడంకూడా నిరుత్సాహం కలిగిస్తుందన్నారు.

రాష్ట్రంలో తెలుగును అధికార భాషగా ప్రవేశ పెట్టడానికి త్వరలో బిల్లును ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించి నందుకు ఆనందం హర్షం వెలిబుచ్చారు.

అర్చ్రాయి పన్ను రద్దుచేసినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు. నిజామాబాద్ వద్ద వైద్యకళాశాల ఏర్పాటుకు సంకల్పించడం, న్నెలూరు విహార్ ఏర్పాటుకు ప్రజానీకం హర్షిస్తారన్నారు.

తెన్నేటి వ్యాఖ్య

"ఈ బడ్జెట్ అడినది అటూ పాడినది పాటగా వున్నది. ఊరిలో బియ్యం లేవన్న సంగతే మంత్రికి తెలియదు, లక్షలాది ప్రజానీకాన్ని బాధిస్తున్న సమస్యలు ప్రస్తావనేలేదు. గోదావరిపై బ్యారేజి, రైల్వేలైన్లకి సంబంధించిన ప్రసావనేలేదు అర్థికశాస్త్రం గాజుకొంపలో కూర్చుని ఉన్నది." అని అన్నాడు నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం.

స్వతంత్ర పార్టీ నాయకుని వ్యాఖ్య

స్వతంత్రపార్టీ శాసనసభ పక్షం నాయకుడు శ్రీ ఏ. రాజగోపాలనాయుడు వ్యాఖ్యానిస్తూ ఈ బడ్జెట్ ప్రతిపాదనలు విరుద్ధాభిప్రాయ పూరితంగానూ నిరాశాజనకంగానూ ఉన్నాయన్నారు. ఈ బడ్జెటు చురకాసారి రైతాంగంపైఅదనపుపన్ను భారాన్ని వేసిందని దీనిని తీవ్రంగా ప్రతిఘటిస్తామని అన్నాడు. నోట్లముద్రణం మూలంగానే ధరలు పెరుగుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించినట్లులేదన్నారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా తీసుకొనడానికి కేంద్రాన్ని ఒప్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామీణ గృహనిర్మాణ పథకాలకు ప్రత్యేకించి హరిజనుల గృహవసతి విషయం ఈ ప్రతిపాదనలో లేనందుకు విచారం ప్రకటించారు

వావిలాల వ్యాఖ్య

ఈ బడ్జెట్ ప్రతిపాదనల్ని నిరాశ పూరితంగా వున్నాయి. ధరలు ఆహార పరిస్థితి వ్యవసాయ ఉత్పత్తి మున్నగు విషయాలలో ఆర్థికమంత్రి వ్యక్తీకరించిన విశ్వాసం అత్యంతవనగావుంది.

"విమానదాడులు ఆగిన పిమ్మటనే జెనీవా సభ"

వియత్నాం సంక్షోభంపై భారత్ సూచనకు సోవియట్ సమాధానం

మాస్కో, ఫిబ్రవరి 23

వియత్నాం సంక్షోభ పరిష్కారానికి జెనీవా సభ ఏర్పాటు చేయాలన్న భారతదేశ సూచనకు సోవియట్ యూనియన్ సుముఖభావం వ్యక్తం చేస్తూనే ఆ సభ జరగడానికి ముందు ఉత్తర వియత్నాంపై అమెరికా జరుపుతున్న విమాన దాడులు ఆపు చేయబడాలని స్పష్టం చేసింది.

మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. ఎన్ కౌల్ నిన్న సోవియట్ ప్రధాని కోసిగిన్‌ను కలుసుకొన్నప్పుడు. ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

కోసిగిన్, కౌల్ రిద్దరు వియత్నామ్ పరిస్థితిపైన, భారత-సోవియట్ సంబంధాలను గురించి గంటపేపు మనస్సు విప్పి మాట్లాడుకొన్నారని, ఆ చర్చలు ప్రయోజనకరమైనవిగా వున్నవని పి. టి. ఐ విలేకరి తెలుపుతున్నారు.

నిప్పుతో అమెరికా చెలగాటం

ఉత్తర వియత్నాం పెంచుతున్న సోవియట్ వాణిజ్య నౌకలపై అమెరికా విమానాలు క్రిందిగా ఎగురుతూ వేధిస్తున్నవని, అవలీ ఉద్రిక్తంగావున్న ఆ ప్రాంతంలో ఇలాంటి కవ్వింపు చర్యలు మహోపద్రవానికి దారితీసే ప్రమాదంకలదని సోవియట్ వాణిజ్య నౌకా మంత్రిత్వశాఖ వారు హెచ్చరించారు.

ఒక్కొక్కప్పుడు అమెరికా విమానాలు సోవియట్ వాణిజ్య నౌకలపై 65 అడుగుల ఎత్తున ఎగిరిన ఉదంతాలు కూడా వున్నవని ఆయన అన్నారు.

అమెరికా జరుపుతున్న ఇలాంటి కవ్వింపు చర్యలకు తీవ్రనిరసనను వ్యక్తంచేస్తూ సోవియట్ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి గత రాత్రి అధికారిక పత్రం అందజేసింది.

పోలీసుపార్టీ నాయకుల అరెస్టులు అక్రమం

ప్రదేశ్ శాసనసభలో కమ్యూనిస్టుసభ్యుల ఖండన

హైదరాబాద్, ఫిబ్రవరి 24

పోలీసు కమ్యూనిస్టుపార్టీకి చెందిన 22 మంది శాసనసభ్యులను సమావేశ చర్చలలో పాల్గొనకుండా నిర్బంధించి ఉంచడం అక్రమమనీ, ప్రజాస్వామిక విరుద్ధమని కమ్యూనిస్టు సభ్యులు నేడు శాసనసభాసమావేశంలో తమ తీవ్రనిరసన తెలిపారు.

ఈ విధంగా ప్రజలచే ఎన్నుకోబడిన శాసనసభ్యులను డిటెన్యూలుగా నిర్బంధించి ఉంచి సమావేశానికి హాజరుకమ్మని గవర్నరు నుండి వారికి నోటీసులు అందినప్పటికి ప్రభుత్వం వారిని బడ్జెట్ చర్చలలో పాల్గొనకుండా నిర్బంధించి ఉంచడం అన్యాయం, అక్రమం ప్రజాస్వామ్య విరుద్ధమూనని బడ్జెట్ సమావేశ ప్రారంభంలో కమ్యూనిస్టుసభ్యులు దాలాతీవ్రనిరసన ప్రకటించారు.

శాసనసభ నేటి ఉదయం 11-30 గంటలకు ప్రారంభమైంది. శాసనసభకు నూతనంగా ఎన్నికైన సభ్యుడు శ్రీ రాఘవాచార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తదనంతరం స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఒక ప్రకటన చేస్తూ ఈ విధంగా అన్నారు.

'శాసనసభలో శ్రీ సుందరయ్య గ్రూపుకు చెందిన 22 మంది సభ్యులను ప్రభుత్వం అరెస్టుచేసి డిటెన్యూలుగా వుంచింది. వారిప్పుడు డిటెన్యూలుగా ఉన్నారన్న విచారకరమైన వార్తను సభవారికి తెలియజేయవలసి వచ్చింది.

వీరి సభ్యత్వానికి విఘ్నం కలుగని రీతిలో జైళ్ళలో వీరిని చూడవలసినదిగాను, వారికి, వారి కుటుంబాలకు కూడా తగు సౌకర్యాలను కలుగజేయవలసినదిగాను నేను ప్రభుత్వాన్ని కోరాను.

స్పీకరు ప్రకటన అనంతరం వెంటనే శ్రీ అడుప్ల రామచంద్రారెడ్డి లేచి ఒకవైపున శాసనసభ సమావేశానికి హాజరు కావలసినదిగా వారికి గవర్నరు నోటీసులు పంపించినప్పుడు, వారిని సమావేశానికి హాజరు కానివ్వకుండా ప్రభుత్వం ఎలా నిరోధిస్తుందని ప్రశ్నించారు

దీనికి స్పీకరు సమాధానం చెబుతూ డిటెన్యూలను శాసనసభ సమావేశానికి హాజరు అయ్యేలా చూడడానికి న్యాయసూత్రమేదీ లేదన్నారు.

శ్రీయుతులు వర్రా సత్యనారాయణ యన్. అర్ ధాత్లా, టి. పోతరాజు, సుబ్బారావు శాసనసభ తమను సమావేశానికి హాజరు కానివ్వకపోవడం తమను సమావేశానికి హాజరు కానివ్వకపోవడం తమను ఉత్తరం రాశారని, కాని వారి కోర్కెను తీర్చడానికి తనకు సాధ్యంకాదని అన్నారు.

శ్రీయుతులు వర్రా సత్యనారాయణ యన్. అర్ ధాత్లా, టి. పోతరాజు, సుబ్బారావు శాసనసభ తమను సమావేశానికి హాజరు కానివ్వకపోవడం తమను ఉత్తరం రాశారని, కాని వారి కోర్కెను తీర్చడానికి తనకు సాధ్యంకాదని అన్నారు.

శ్రీమతి అడుప్ల కమలాదేవి: ఏలాంటి విచారణ లేకుండా తమ విద్యక్తధర్మాలను నిర్వర్తించుకొనే నిమిత్తంకూడా ఈ విధంగా ఒక పార్టీకి చెందిన మొత్తం సభ్యులను జైళ్ళలో పెట్టడం ఏ తరహా ప్రజాస్వామ్యం?

శ్రీ వంకా సత్యనారాయణ: గవర్నరు నోటీసులు పంపినప్పటికి సభ్యులను సమావేశానికి హాజరు కానివ్వకుండా నిరోధించడం గవర్నరుగారు, ఆయన ఉత్తర్వులను అగౌరవపరచడం కాదా? నిర్బంధంలో వున్న సభ్యులు సమావేశంలో పాల్గొనేలాగా చూడవలసిందిగా స్పీకరును కోరుతున్నాను.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి మాట్లాడుతూ నిర్బంధంలో ఉన్న సభ్యులను సమావేశానికి హాజరు కానిచ్చినంత మాత్రాన భారత రక్షణకు విఘాతం కలిగేదేమీ లేదు గదా అని ప్రశ్నించారు.

శ్రీ టి. కె. ఆర్ శర్మ (సోషలిస్టు కర్నూలు) కేరళలో విశ్వాస రాహిత్యతీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంలో నిర్బంధంలో ఉన్న సభ్యులు శాసన సభకు హాజరయ్యేందుకు వీలుగా వారివిడుదలచేసినవంత్రప్రభావుంటుంది.

స్పీకరు: ఆ సంప్రదాయాన్ని గురించిరేపు పరిశీలిద్దాం.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు, శ్రీ అడి నారాయణరెడ్డి గార్లునైతం ఇదే అంశాన్ని లేవనెత్తి నిర్బంధించిఉన్న సభ్యులు సమావేశంలో పాల్గొనేవిధంగా చూడవలసినదిగా స్పీకరును కోరారు.

స్పీకరు సమాధానం చెబుతూ ఈ విషయంలో ప్రభుత్వాన్ని కోరినందువల్ల ప్రయోజనమేమీ లేదనీ తాను ఈవిధంగా యాచించలేనని అన్నారు.

నోరుమెదపని ప్రభుత్వపక్షం

ఈ అంశాలను లేవనెత్తినపుడు ప్రజారిపబ్లికన్ పార్టీ సభ్యుడుగానీ, సోషలిస్టుగానీ నోరు మెదపలేదు. వారు ఏమిటి వ్యాఖ్య చేయలేదు. శ్రీ వావిలాల ప్రసంగిస్తూ డిటెన్యూల సమస్యను ప్రస్తావించి ఈ విషయమై తాను, అనేకమంది ప్రతిపక్ష సభ్యులూ వాయిదా తీర్మానాలను సభ ముందుంచామని వాటిపై చర్చకు అనుమతించాలనీ స్పీకరును కోరారు

స్పీకరు శ్రీ వావిలాల వాయిదాతీర్మానాలకు నోటీసులు ఇచ్చామంటున్నారు. కానీ నాకు వాయిదా తీర్మానాలేవీ అందలేదు. మూడు కోణాలకితం నోటీసులు ఇచ్చిన తీర్మానాలు స్పీకరుకు అందలేదంటే ఈ శాసనసభ కార్యాలయం పనిచేస్తున్న తీరుకు విచారి చవలసి వస్తుంది.

నాగా సమస్యపై శాంతిదళం ప్రతిపాదనలు

ఉభయ ప్రతినిధుల ఆమోదం

మకోచుంగ్, ఫిబ్రవరి 23

నాగభూమి భారత యూనియన్‌లో భాగంగా నాగసమస్య పరిష్కారానికి నాగశాంతిదళం రూపొందించిన కొన్ని ప్రతిపాదనలకు ప్రభుత్వ ప్రతినిధి వర్గనాయకులూ, అజ్ఞాతనాగానాయకులు తమ పూర్తి ఆమోదాన్ని ప్రకటించారు.

ఈవేసవిలో భారత ప్రధాని రష్యాయా

విశాలాంధ్ర

చిన్నకార్ల పథకం

గుత్తపెట్టుబడిదారులకు కాంగ్రెస్‌పార్టీ పైనగల పలుకుబడి ఫలితంగా ప్రభుత్వ విధానాలను, నిర్ణయాలను, వారు ధ్వంసం చేస్తున్న ఉదంతాలు అనేకం

చిన్నకార్ల తయారీ పథకం ఇందులో ఒకటి

చౌక ధరకు చిన్నకార్లను తయారు చేయాలనే ఆలోచన 1960 నుండి అంటే నాలుగేండ్ల క్రితంనుండే ప్రభుత్వ వర్గాలలో వినవస్తున్నది 1960 లో రేనాల్ట్ కంపెనీ అనే ఒక ఫ్రెంచి సంస్థతో ఈ విషయమై ప్రభుత్వం చర్చలు కూడా జరిపింది కాని ఈ చర్చలు మధ్యలోనే ఆగిపోయాయి. చిన్నకార్ల తయారీ పథకాన్ని ప్రభుత్వం హఠాత్తుగా విరమించుకున్నది.

ప్రయివేటు రంగంలో కార్లు తయారు చేసే బిర్లా తదితర కంపెనీలు ప్రభుత్వంపై తెచ్చిన ఒత్తిడే అందుకు కారణం ప్రభుత్వరంగంలో చౌకగా చిన్నకార్లు తయారైతే, శ్రీమంతవరకూ కార్ల తయారీలో, అమ్మకంలో కలిగిఉన్న గుత్తాధిపత్యం పోతుందన్న స్వార్థంతో వీరు ప్రభుత్వ వర్గాలపై కనపరచిన వత్తిడిని ప్రయోగించి, చిన్నకార్ల పథకాన్ని ధ్వంసం చేశారు

గుత్తపెట్టుబడిదారులకు కాంగ్రెసు పార్టీకిగల వర్గ బాంధవ్యముట్టిది.

చిన్నకార్ల ఉత్పత్తిపై తమకుగల గుత్తాధిపత్యాన్ని అవకాశంగా తీసుకొని ఈ కంపెనీలు కార్లధర విపరీతంగా పెంచి అధికంగా కోట్లు ఆర్జిస్తూ వుండటంవల్లనే చౌక ధరలకు చిన్నకార్లను ప్రభుత్వమేతయారు చేయాలనే ఆందోళన ప్రారంభమయింది

అంతేకాదు, ఈ కంపెనీలు చిన్నకార్ల ఉత్పత్తి ప్రారంభించి అనేక సంవత్సరాలయినప్పటికీ, వీటిని సంపూర్ణంగా ఇక్కడే తయారు చేయడానికి పూనుకోకుండా ముఖ్యమైన భాగాలు దిగుమతి చేసుకొంటున్నారు ఇందుమూలంగా ఎంతో విలువైన విదేశీమారకం కొన్ని కోట్లు వీటా వ్యయమవుతున్నది. ఈ విధంగా వ్యయమైన విదేశీ ద్రవ్యంతో ఈపాటికి ప్రభుత్వమే చిన్నకార్ల ఫ్యాక్టరీని నెలకొల్పివుండవచ్చు.

ఇటీవలనే భారతదేశంలో పర్యటించిన జెకోస్లావేకియా మంత్రి, ప్రభుత్వరంగంలో చిన్నకార్ల తయారీ పథకానికి తాము ఆర్థిక, సాంకేతిక సహాయం చేయగలమని కేంద్రపరిశ్రమల మంత్రి టి. టి. యన్ సింగ్‌కు ఒకటికి రెండుసార్లు తెలియజేశారు.

ఐనా ప్రభుత్వం ఈ నాటికీ ఇందుకు సుముఖంగా లేదు. రాజ్యసభలో ఈ సమస్యపై వచ్చిన ప్రశ్నలకు సమాధానంగా, కేంద్ర మంత్రి టి. టి. యన్. సింగ్, నాలుగో ప్రణాళికలో చిన్నకార్ల పరిశ్రమను ప్రభుత్వం స్థాపిస్తుందనీ అయితే అది ప్రభుత్వ రంగంలోనా, ప్రయివేటురంగంలోనా అనే విషయం ఇంకా తేలలేదని అన్నారు. బ్రిటన్, జపాన్, ఫ్రాన్సు, జెకోస్లావాకియాలలో ఈ విషయమై చర్చలు జరుపుతున్నామని, ప్లానింగ్ కమిషన్ అనుమతి పొందవలసి ఉందని కూడా అన్నారు.

మంత్రి సమాధానాల తీరుచూస్తే, ప్రభుత్వం చిన్నకార్ల తయారీ పథకాన్ని అమలు జరిపేందుకుకాక, దానిని ఎలా బుట్టదాఖలు చేయాలనా అనే విషయంలోనే ఎక్కువ శ్రద్ధ ప్రదర్శిస్తున్నట్లు విదితమౌతుంది.

చిన్న కార్లను ఉత్పత్తిచేసే పారిశ్రామికవేత్తలు తమ కార్ల ధరలను తగ్గించటం పాధ్యం కాదని తెలియజేసినట్లుకూడామంత్రిఅన్నారు. కాని ఆ విషయం ఇంకా ప్రభుత్వం పరిశీలిస్తున్నదట

ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు స్థాపించి, వినియోగదారులకు చౌకగా, వస్తువులు అందజేయాలనే ఆలోచన కంటే గుత్తవర్గాలకు నొప్పికలగకుండా, ప్రవర్తించాలనే యత్నమే ప్రభుత్వంలో హెచ్చుగా ఉంది. చిన్నకార్లను తయారుచేసే పెట్టుబడిదార్లకు హామీ లిచ్చి, ఏదో నామమాత్రంగా ధరలు తగ్గించినట్లు వారిచే ప్రకటింపజేసి, ఇక ప్రభుత్వరంగంలో వేరే పరిశ్రమ ఎందుకూ అని చెప్పివేసేందుకే ప్రభుత్వంయత్నిస్తున్నది

ఇందుకు కారణం లేకపోలేదు

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగం

[1 వ పేజీ తరువాయి]

కాత్రాక్రింద రూ. 161 23 కోట్ల వ్యయం కేటాయించబడింది. 1964-65 సవరించిన అందనాల మొత్తం రూ 150 23 కోట్లు. వివరాలు:

(రూ. కోట్లు)

	1964 65 సవరించిన అందనాలు.	1965-66 బడ్జెటు అందనాలు
(అ) మామూలుఖర్చు	120.61	125.68
(ఆ) రాష్ట్ర ప్రణాళిక	23 01	27.48
(ఇ) కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు	6.41	8 07
	150.23	161 23

1964 - 65 తో పోలిస్తే 1965 - 66 మామూలు ఖర్చులో కనబడే పెరుగుదల ప్రధానంగా క్రింది వద్దులకు సంబంధించినట్టిది

వివరాలు:	(రూ కోట్లు)
(అ) విద్య	2.63
(ఆ) వైద్యం, ప్రజారోగ్య వసతులు	0.82
(ఇ) నీటి పారు	1.13

ఇప్పుడున్న వసతుల మామూలు నిర్వహణకు ప్రణాళికా పథకాలకు కావలసిన కేటాయింపులకు అదనంగా, ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్‌లోకన్న అధికంగా గ్రాంటుణు ఈ బడ్జెట్‌లో కేటాయించబడినవి.

(రూ. లక్షలు)

	1964-65లో కేటాయింపు అదనపు కేటాయింపు	1965 66 లో
1. షెడ్యూల్డు కులాలకు ఇళ్ళ స్థలాలు	20	10
2. రాష్ట్రరాజమార్గాలనిర్వహణ	400	60
3. జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులక్రింద నుండే రోడ్ల నిర్వహణ	100	50
4. రోగులకు ఆహార ఖర్చు, మందులు ఖర్చు	202	40
5. నీటివనర్ల నిర్వహణ	220	41
6. సమాజనికాన ప్రాజెక్టులకు గ్రాంటు	146	32
7. షెడ్యూల్డు కులాలు, జాతులు వగైరాల వారికి స్కాలర్ షిప్పులు ఇత్యాది	147	49
8. ప్రాథమిక విద్య	793	157
9. సెకండరీ విద్య	360	40

రెవిన్యూ తరుగు: 1965 66 రెవిన్యూ అందనాల ప్రకారం తరుగు రూ 6.70 కోట్లు వుంటుంది. ఈ యేడాది సవరించిన అందనాల ప్రకారం తరుగు రూ. 7 54 కోట్లు

పెట్టుబడి వినియోగం

వచ్చే యేడాది ప్రణాళిక. ప్రణాళికేతర పథకాలక్రింద పెట్టుబడి వినియోగం రూ 55.72 కోట్లు వుంటుంది. వివరాలు:—

నీటిపారు

(రూ లక్షలు)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు	1.800
కళ్ళూరు-కడప కాలవ	39
తుంగభద్ర ఎగువ కాలవ	380
ఫ్రాజెక్టులింద మళ్ళింపు పథకం	25
కృష్ణా ప్రాజెక్టు	15
పోచంపాడు ప్రాజెక్టు	137
ఇతర పథకాలు	886

విద్యుచ్ఛక్తి

(రూ. లక్షలు)

ఎగువ నీలేరు జల-విద్యుచ్ఛక్తి పథకం	500
శ్రీశైలం జల-విద్యుచ్ఛక్తి పథకం	453
బలిమెలా	150
ఇతర పథకాలు	18

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుద్వారా నిర్వహించబడు పథకాలు వీటిలో చేర్చబడలేదు.

పరిశ్రమలు

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ 100

అపీఇపీ

రోడ్డు రవాణా కార్పొరేషన్ 73

సెక్రటేరియట్, తదితర భవనాల నిర్మాణాలు 100

ఇతర పథకాలు 11

అప్పులు: మొత్తం అప్పులు రూ. 94.37 కోట్లు వుండవచ్చు. ఇందులో రూ. 30 33 కోట్లను పాతబుణాల చెల్లింపుకు వినియోగించి మిగతా మొత్తాన్ని పెట్టుబడి కార్యక్రమానికి అప్పుచేయాలని వున్నది. అయితే ఈ మొత్తంలో తాత్కాలికంగా సాధారణ వడుపాయాలకు లభించే అడ్వాన్సులు, వాటి చెల్లింపులు చేర్చలేదు.

డిపాజిట్లు వగైరా: 1965.66లో డిపాజిట్లు, అడ్వాన్సుల మూలంగా అప్పులు నికరంగా రూ. 9.72 కోట్లు వుండవచ్చు.

బుణాలు, అడ్వాన్సులు: అభివృద్ధి లక్ష్యాలకై చేసే బుణాలు, అడ్వాన్సులకు చెందిన కొన్ని ముఖ్యాంశాలు:—

1. పురపాలక సంఘాలకు బుణాలు,
2. భూమి అభివృద్ధి, వ్యవసాయపు పనిముట్లు వగైరాలకు సాగుదార్లకిచ్చే బుణాలు.
3. ఎరువులకు బుణాలు.
4. సహకార సంఘాలకు, భూమి తనఖా ద్యాంశులకు బుణాలు.
5. సమాజనికాన కార్యక్రమం క్రింది బుణాలు.
6. కొత్త రేవుల నిర్మాణ పథకం క్రింద బుణాలు.
7 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు బుణాలు.

ప్రణాళికేతర: మూడవ ప్రణాళిక ప్రారంభంనాటికి రూ. 218.78 కోట్లుగానున్న ప్రభుత్వపు ప్రణాళికేతర బాధ్యత 1965 మార్చి అంటుకు రూ. 432. 09 కోట్లకు పెరగవచ్చు ఇలా సమకూర్చుకున్న మొత్తాల్లో పెద్దభాగాన్ని నీటిపారుదల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకై వినియోగించబడుతుంది. అయితే ఈ ప్రాజెక్టులు పరిపూర్తి కావటానికి దాలాకాలం పట్టుతుంది. పనితాలు భారీ తరహావారు అనుభవిస్తే వాటి ఇప్పటి సాధారణాదాయాలను నేటి తరంవారు భరించవలసి వస్తుంది. అందుకని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఖర్చులపై వడ్డీని చెల్లించ కాలంలో వసూలు చేయకుండా వాయిదా వేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని వత్తిడిచేస్తున్నాం. ఇలాంటి సందర్భాల్లో "మోరటోరియమ్"ను మంజూరుచేసే పథకాన్ని రూపొందించవలసిందిగా తృతీయ 'ఆర్థిక సమితి' కూడా కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా సిఫారుసు చేసింది. అయినా దురదృష్టవశాత్తు కేంద్ర ప్రభుత్వం మన ఈ ప్రాజెక్టుకు 1962 సంవత్సరాన్ని దాటి మోరటోరియమ్ గడువును విస్తరించటానికి అంగీకరించకపోవటం జరిగింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిమిత్తమై ఇంతవరకు తీసుకున్న బుణాంశపై సాలుసరి వడ్డీ ఇప్పటికి సుమారు రూ 8.72 కోట్లు వుంటుంది. తత్ఫలితంగా రాష్ట్ర ఆర్థిక వనరుల పరిస్థితి కొంచెం క్లిష్టంగానే వుంది. అయినా ఈ సమస్యకు కేంద్ర ప్రభుత్వం తగు పరిష్కారమార్గాన్ని కనిపెట్టగలదనే ఇంకా ఆశిస్తున్నాం.

చిన్నపొదుపు ఉద్యమం. ముఖ్యమైన ఆర్థిక వనరులలో ఒకటిగా భావించబడిన చిన్నపొదుపు ఉద్యమం మన రాష్ట్రంలో ఏమంత చెప్పుకోతగ్గంతగా పురోగమించలేదు.

అభివృద్ధి కార్యక్రమాల పురోభివృద్ధి

మూడవ ప్రణాళికలో ఎనిమిది అభివృద్ధి వద్దులక్రింద జరిగిన కార్యక్రమాల అభివృద్ధినిగురించి గౌరవసభ్యులకు ఏ పేటాలాగానే ఈసారికూడా ఒక ప్రత్యేక నివేదికను అందించటం జరిగింది. ఈ సందర్భంలో కొన్ని ముఖ్యాంశాలను ప్రస్తావించటం అప్రస్తుతం కాదనుకుంటాను.

విద్య

ప్రణాళికలో నిర్దేశించిన ప్రధాన లక్ష్యాలను సాధ్యమైనంతవరకు కొనసాగించటంలో శోధ్యదే దుకుగాను ప్రణాళికా వినియోగాన్ని రూ. 15 05 కోట్లనుంచి రూ. 18.10 కోట్లకు పెంచడం జరిగింది. బడ్జెట్ సంవత్సరంలో అదనంగా పెట్టుబడి ప్రాథమిక ఉపాధ్యాయులను నియమించాలని సంకల్పించాం. సెకండరీ విద్యారంగానికికూడా తగు శ్రద్ధ చూపబడుతూవుంది. ఈ వదులకి ద లక్ష్యాలను కొద్దిగా అధిగమించటంకూడా జరిగింది.

విద్యాప్రమాణాన్ని అభివృద్ధి పరచేందుకై తీసుకొన్న చర్యలు ఉపాధ్యాయులకు శిక్షణ వసతులను విస్తరి పచేయటం శిక్షణపొందే ఉపాధ్యాయులకు హెచ్చు స్టయిపండ్ల నివ్వటం ద్వారా వారికి అందులో ఆసక్తి కలిగించటం ఉద్యోగాల్లో నున్న శిక్షణ పొందని ఉపాధ్యాయులకు శిక్షణకాలంలో పూర్తిజీతం ఇవ్వటం. సెకండరీ పాఠశాలలకు వైజ్ఞానిక పరికరాలను సమకూర్చటం, రాష్ట్ర విద్యా సంస్థను, వైజ్ఞానిక విద్యాకేంద్రాన్ని ఏర్పాటు చేయటంకూడా విద్యా ప్రమాణాన్ని అభివృద్ధి చేయటానికి దోహదంగా వుంటుంది.

విశ్వవిద్యాలయ రంగంలోకూడా స్థిర పురోగతి ఏర్పడుతూనేవుంది. ఆధ్యాత్మికశాస్త్రాలకు దాలా ప్రాధాన్యం కలిగించిన యూనివర్శిటీ గ్రాంట్సు కమీషన్ నిర్దేశించిన జీతాల ప్రమాణాలు అధిక సంస్థలలో ప్రవేశ పెట్టబడినవి. ప్రైవేటు కళాశాలలకు సహాయక గ్రాంట్లు ఇచ్చే విషయం ఇంకెక్కువ ధారాళంగా వుంటే బాగుండేదని దీనికిగాను తగిన అదనపు కేటాయింపు వచ్చే సంవత్సరపు బడ్జెట్‌లో చేయబడింది.

రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు అధీనములో నున్న పాఠశాల స్కూలు షిప్పుల దానం క్రింద సంవత్సరం రూ 18 51 లక్షలు ఉండేది. దానిని ఈ ఏడాది రూ. 34.88 లక్షలకు పెంచడం జరిగింది. ఈ మొత్తాన్ని ఇంకా, వచ్చే యేడాది - రూ. 40 లక్షలకు పెంచబడింది. స్కాలరు షిప్పులను చెల్లించే విధానం ఈ ఏడాది మార్చబడింది. ఈ స్కాలరు షిప్పులను నెలసరివడ్డీని డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపిణీచేస్తున్నారు ఇంకా ఈ విధానాన్ని మరింత పదిలింపజేయటం కూడా వుంది. ఇప్పటిలాగా ఆయా జాబితాపత్రులుకాక ఆ యా విద్యాసంస్థల అధిపతులే ప్రతిభద్యస్థాయిచ్చే స్కాలరుషిప్పులను తిరిగి మంజూరు చేయగలిగేట్లుగా వారికి అధికారమివ్వాలనే అభిప్రాయం ఉన్నది. స్కాలరుషిప్పులను త్వరగా యివ్వటానికి, ఒకేవిద్యార్థి, ఒకే సమయంలో ఏ రకమైన స్కాలరుషిప్పులను పొందకుండా నివారించడానికి, (కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జాతీయ స్కాలరు షిప్పులను, బుణాల పద్ధతి స్కాలరు షిప్పులను దృష్టిలో పెట్టుకొని అర్హతగల విద్యార్థులకు సకాలంలో స్కాలరు షిప్పులను మంజూరు చేసేందుకుగాను వివిధ శాఖల అధిపతులలోనూ, ప్రభుత్వ ప్రతినిధులలోనూ కలిసి ఒకట్రోడ్డును స్థాపించాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది.

కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయడానికి, మాధ్యమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్చటానికి నిర్దేశించిన ప్రణాళిక కేటాయింపును ఇదివరకే అధిగమించటం జరిగింది. ఇందుకై వచ్చే ఏడాది బడ్జెటులో రు 10 లక్షల ప్రత్యేక కేటాయింపును చేయాలని విశ్వాసించాం.

ప్రభుత్వం నుంచి పంచాయతీ సమితుల యాజమాన్యం క్రిందకు వచ్చిన పాఠశాలల కట్టడాల నిర్వహణకై సమితులకు, తమ వనరులలోనే కట్టుకొన్న పాఠశాలల భవనాల నిర్వహణకై అర్థికంగా దుర్బలంగా, చిన్నవిగా ఉన్న పంచాయతీ సమితులకు, కొత్తపాఠశాలల కట్టడాలను నిర్మించేందుకై పంచాయతీ సమితులకు గ్రాంట్ల నిచ్చేందుకై మరొక వంద లక్షలనుకూడా సమకూర్చటం జరిగింది.

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించటంకోసం హైస్కూలు పరీక్షల్లో ప్రథమ స్థానాలను పొందే మొదటి ముగ్గురు విద్యార్థులకూ స్కాలరు షిప్పులను ఇచ్చే నిమిత్తం వచ్చేయేడాది బడ్జెటులో రు. 3 లక్షలు ప్రత్యేకంగా కేటాయించబడినవి. ఈరకమైన షిప్పులు నాల్గు సంవత్సరాలపాటు వుంటాయి వృత్తివిద్యకు సంబంధించిన సందర్భంలో అటు, ఏడు ఏళ్ళకు లేదా డిగ్రీకోర్సు అయితేనాల్గుఏళ్ళవ్యవధికిప్రతి రోజూ పెరుగుతున్న తాకిడిని తగ్గించటానికి డబ్బుకు లభించే గడువున్న గిరాకిని తీర్చటానికి ప్రత్యేకంగా ఒక భవనాన్ని నిర్మించాలనివుంది. దీనికి సుమారు రూ. 12 లక్షలు అవుతుంది. ఇప్పుడు ఉస్మానియా హాస్పిటల్‌కు ఇన్ - పేషంటు వార్డుగా అనుబంధంగా వుంటుంది. ఇందులో నగరి మొత్తం వచ్చే ఏడాది బడ్జెటులో కేటాయించబడింది. పనికరాలు వగైరాలకుకావలసిన డబ్బుతోసహా మిగతా మొత్తం ఆ తర్వాత సంవత్సరాల్లో సమకూర్చబడుతుంది.

ఒక ప్రాంతీయ పట్టభద్రానంతరపు వైద్య విద్యా పరిశోధన కేంద్రం హైదరాబాద్‌లోవచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభింపబడుతుంది. ఇందు నిమిత్తమై ఉస్మానియా వైద్య కళాశాల భవంతులను మిగతా సౌకర్యాలను వినియోగించాలని వుంది. అదనంగా ఉస్మానియా హాస్పిటల్‌లో 250 పడకలు, మిగతా హాస్పిటల్సులో సుమారు 150 పడకలు మొత్తంమీద 400 పడకల పట్టభద్రానంతర విద్యకు సమకూర్చబడుతయ్. ఈ కేంద్ర స్థాపనకు నిర్వహణకు కావలసిన ధనాన్ని మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరటమైనది. ఈ ఏర్పాట్లుమూలంగా, ఇప్పుడున్న పట్టభద్రపు తరగతుల ప్రవేశాల విషయంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా వుండేందుకై తగు ఏర్పాట్లు జరుగుతున్నయ్. హైదరాబాదు గాంధీ వైద్యకళాశాలలోనూ అదనంగా చౌరిసా 30 సీట్లు చొప్పున పెంచాలని కూడా ఉన్నది.

1960 జూన్ నుంచి నిజామాబాద్‌లో ఒక ప్రాంతీయ వైద్యకళాశాలను ప్రారంభించాలని నిశ్చయించాం ఇందుకు సుమారు రు. 2కోట్లు అవుతుంది. కళాశాల, హాస్పిటల్ వగైరాల నిర్మాణ కార్యక్రమం వచ్చే ఏడాది ప్రారంభమవుతుంది. ఇ దుకనవసరమైన డబ్బును మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరటమైనది.

క్రొత్త శుద్ధఆయుర్వేదపాఠ్యక్రమం ఏర్పడేలోపు, 1962 నుంచి ప్రవేశాలు జరుపబడిన విజ్ఞానమయూర్వేద కళాశాల, ప్రభుత్వ కళాశాల మళ్ళీ ఈ ఏడాది ప్రారంభింపబడినై. వ్యాన్ సంపు సిపాయిల నాధారం చేసుకొని ఏర్పాటైన కొత్త శుద్ధ ఆయుర్వేద కోర్సు శుద్ధ యునాని కోర్సు ఈ రెండు కళాశాలల్లో ప్రారంభింపబడినై. ఒక్కొక్క కళాశాలలోనూ 50 మంది విద్యార్థులు చొప్పున ప్రవేశాలు ఏర్పాటు చేయబడినై.

నీటిసాగు ప్రాజెక్టులు

నాగార్జునసాగరు ప్రాజెక్టు అభివృద్ధి అనురంగాల్లోనూ సాగిపోతోంది ప్రధాన స్పిల్వే సుమారు పూర్తి అయింది. కాలువలు, పంపిణీ పథకాలు కూడా దీనితోపాటుగా పూర్తిచేయబడుతున్నయ్ ప్రాజెక్టుపనివేగాన్ని త్వరితపరచేందుకై కేంద్ర ప్రభుత్వం రు 18 కోట్లవరకు అదనపుధనాన్ని సమకూర్చింది. ఇందులో రు 4 కోట్లు ప్రస్తుత సంవత్సరంలో ఖర్చు అయినై. మిగతా రు 9 కోటలు వచ్చే యేడాది బడ్జెటులో కేటాయింపు చేయబడింది. ఇది మామూలుగా రు9కోట్లనుండి రు 10కోట్లదాకావు దేసాలనికి అదనంగా వినియోగించుకోవ్యే మొత్తం. కేంద్ర ప్రభుత్వపు సకాల సహాయం వలితంగా, 1966 జూన్ నాటికిసుమారు 5.8లక్షలఎకరాలకుకావలసిన నీటి వనరును సమకూర్చటానికై వీలవుతుంది. ఈ సంవత్సరం రూ 1.5 కోట్లు 1965-66 లో రూ 1.7 కోట్లు అధిక కేటాయింపు చేయటంతో తుంగభద్ర ఎగువ కాలవ ఎనికూడా మొదట్లో అనుకున్నదానికన్న వేగంగా సాగిపోతోంది. ఇదికాక, పోదంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులకు కూడా తగిన కేటాయింపులు చేయబడినై. మిగతా భారీ, మధ్యరకం నీటిసాగుపథకాలపట్ల కూడా తగు శ్రద్ధచూపబడుతోంది. అలాంటి పథకాలన్నిటికి తగు మొత్తాలు కేటాయించబడినై.

విద్యుచ్ఛక్తి పథకాలు

1965-66 లో విద్యుచ్ఛక్తి పథకాలకు రూ. 27.8 కోట్ల మొత్తం కేటాయించబడింది. వివరాలు:—

(రూ. లక్షలు)

ఎగువ నీలేరు జల-విద్యుచ్ఛక్తిపథకం	500
శ్రీశైలం జల-విద్యుచ్ఛక్తిపథకం	533
కిన్నెరసాని ప్రాజెక్టు	104
కొత్తగూడెం ప్రధమ దశ	815
రామగుండం థర్మల్ పథకం	200
బలిమెలా	150
తెలంగాణా జల-విద్యుచ్ఛక్తి పథకం	30
ఆ తరహాస్థాయిపు ఏర్పాట్లతోసహా ప్రసారము, పంపకం	400
ఇతర చిన్నతరహా పథకములు	47

ఈ ఖర్చులో అధిక భాగం రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు భరిస్తుంది. ఇందుకు తగిన మొత్తాలను ప్రభుత్వం సమకూరుస్తుంది ఇందుకు అదనంగా బోర్డు తన వనరులద్వారా, అప్పుల ద్వారా ఇంచుమించు రూ. 4.63 కోట్లు సమకూర్చుకొన గలుగుతుంది.

రోడ్లు

రోడ్ల నిర్వహణకై చేసే కేటాయింపులు ఏటేటా పెంచబడుతూ వస్తున్నప్పటికీ. ఇంకా మన రోడ్లను సరైన నిర్వహణ లభించటమే లేదు. అందుకని ఈ ఏడాది నిర్వహణ కేటాయింపు రు. 72.75 లక్షలు అధికం చేయబడింది. వచ్చేయేడాది రు. 100 లక్షలు అధికం చేయబడింది ఇదికాక ఈ యేడాది రోడ్డు రోలర్ల కొనుగోలుకై వర్క్స్ డిపార్ట్మెంటుకు రు. 50 లక్షల మొత్తం సమకూర్చబడింది. వచ్చే యేడాది కూడా యిదే మాదిరి కేటాయింపు చేర్చబడింది.

పరిశ్రమలు

మన రాష్ట్రంలో పారిశ్రామిక ప్రాజెక్టులను తీవ్రంగా విరబడివచ్చు—(1) ప్రభుత్వ రంగపు ప్రాజెక్టులు (కేంద్ర రాష్ట్ర ప్రాజెక్టుమొత్తం బాటా ధనం క్రింద పెట్టుబడి పెట్టబడుతుంది ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం బుణంగా సమకూర్చింది కాగా అదే లక్ష్యంతో అదనంగా రూ 74 లక్షల పెట్టుబడి పెట్టుతున్నారు.

హైదరాబాద్ కెమికల్స్ అండ్ పెర్టిలైజర్స్ వ్యవసాయానికి అర్థిక వస్తువులకు అభివృద్ధి పరచుకొనేందుకై 1964 జూన్‌లో రాష్ట్ర ప్రభుత్వం రూ 10 లక్షల బుణాన్ని మంజూరు చేసింది. ఈ ప్రస్తుత అర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టంలో తగుడదనను చూసి దగ్గరదని అనుకుంటున్నాం. 1962-63 లో నష్టం రూ. 12 లక్షలు ఉంది.

ఉన్న ఫ్యాక్టరీల విస్తరణకు, కొత్త ఫ్యాక్టరీల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం 1963 64 లో 41 లైసెన్సులను మంజూరుచేసింది. అప్పుడే కొన్ని ఫ్యాక్టరీల్లో ఉత్పత్తి అరంభమైంది.

మనరాష్ట్రంలోని ముఖ్య పరిశ్రమల్లో పంచదార పరిశ్రమ ఒకటి. ప్రస్తుత తరుణంలో చెరకుసరోత్పత్తి అధికంగానేవుంది. పాలకొల్లు, అమృదాలవలస వద్దనున్న సహకార ఫ్యాక్టరీలు ఒక బి. ఎ ఎస్ ఆఫీసర్ యాజమాన్యం క్రింద పనిచేస్తున్నాయి గడచిన రెండు సెలల్లో చెప్పుకోదగిన అభివృద్ధి కనబడింది. అయినా మొత్తంమీద పంచదార పరిశ్రమ రెండుకారణాల వలన అందోళనకరంగా ఉంది—(1) ఫ్యాక్టరీలన్నింటిలోనూ అత్యల్పంగా కనబడుతున్న రికవరీ (2) ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంచదార ధర మద్రాసు రాష్ట్రంలో క్వింటాలుకు ఏడు రూపాయలు పెంచి, మన రాష్ట్రంలో క్వింటాలుకు సామాన్యంగా 75 పైసలను మాత్రమే పెంచింది. పంచదార పారిశ్రామికులు కేంద్ర ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం సమర్థించింది. పరిశ్రమకు ఎక్కువ ఇబ్బంది కలగని రీతివరకు కేంద్రప్రభుత్వం సవరించగలదని ఆశిస్తున్నాం.

ప్రైవేటురంగంలో మాలిమిల్లులకొరకు ఇటీవలే 18 లైసెన్సులు మంజూరు చేయబడినై కాని ఈ ప్రాజెక్టులు సమర్థవంతంగా సాగటంలేదు. మందకొడిగానే వుందని చెప్పాలి. అందుకు ఉత్పత్తి నారంభించినై, మరికొన్నిటివని వచ్చేయేడాదికి పూర్తికావచ్చు నని విస్తరిస్తూ సాగుతోంది ఇవి కేంద్ర ప్రభుత్వ రంగపు ప్రాజెక్టులు. మన రాష్ట్రంలో ఏర్పాటుచేయబడినట్టివి. ప్రైవేటు రంగంలోని ఇండియన్ టిన్‌ప్లేటు లిమిటెడ్ యంత్రాగారం కూడా ఉత్పత్తి నారంభించింది.

కేంద్ర రంగానికి చెందిన కొన్ని ఇతర ప్రాజెక్టులను కూడా మన రాష్ట్రంలో ఏర్పాటు చేసే సందర్భంలో కేంద్రప్రభుత్వానికి చెందిన అధికారబృందాలు ఈ సంవత్సరం మన రాష్ట్రాన్ని సందర్శించాయి సుమారు రూ. 12 కోట్లు ఖర్చు అయ్యే శింకుస్టెల్లర్ ప్లాంట్ ఏర్పాటు సందర్భంలో పోలీస్ నివాసాల దళం ఒకటి కూడా మన రాష్ట్రాన్ని మూడవప్రాంతం విశాఖపట్నంవద్ద భూమి, నీరు, విద్యుచ్ఛక్తి వసతులను సమకూర్చే విషయమై ప్రభుత్వం హామీ యిచ్చింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం త్వరలోనే నిర్ణయానికి రాగలదని అనుకుంటున్నాం.

కాగా మన రాష్ట్రంలో ఒక మెరైన్ డీజిల్ స్టాంటు రైల్వే సిగ్నలింగ్ వాకరా స్టాంటు పెలి కమ్యూనికేషన్ కేబిల్ యూనిట్టును ఏర్పాటుచేసే విషయమై కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. ప్రభుత్వరంగంలో వర్ధిల్ల ప్రణాళికా శాలంలో ఏర్పాటుకానున్న ఉక్కుయంత్రాగారం గురించి గౌరవ సభ్యులు ఇటీవలే కొన్ని సార్లు రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్టణం ప్రాంతంలో అన్ని అవసరమైన వసతులను సమకూర్చటానికై మాట యిచ్చింది. ఒక ఉన్నతాధికారిని నియమించి దీనికూడా. ఆంగ్లో-అమెరికన్ కాన్సోర్షియం సభ్యులవచ్చే కొలది వారాల్లో ఈ స్థలపు బాగోగుల గురించి తుది నిర్ణయం చేసారు ఈ ఉన్నతాధికారి వారికి తగిన భోగట్టాను సమర్పిస్తారు.

అర్థిక పారిశ్రామికాభివృద్ధి విషయంలో ప్రాంతీయ అసమానత్వాల సమస్య తరచు ఎదురౌతూనేవుంది. రాష్ట్ర ప్రభుత్వంకూడా ఈ విషయం గురించి కేంద్ర ప్రభుత్వానికి కొంచెంగట్టిగా విజ్ఞప్తులు చేస్తూనేవుంది. ప్రణాళికా సమితి, కేంద్ర ప్రభుత్వం, ఈ సమస్యలోని పాదక బాధకాలను గుర్తించినందుకు సంతోషం. పరిస్థితిని దక్కజరిచేయడానికై తగు చర్యలు తీసుకోనబడుతున్నవి. అయితే ఇందుకు చాలా కాలమే పట్టవచ్చు. ఎందుకంటె విషయమే అంత జటిలమైనట్టిది కాని ముఖ్యమైన సంగతి ఏమిటంటే, వారి వైఖరి సరైన దారికి సుముఖం అవటం. ఇది చెప్పుకోదగిన విషయం.

అదనపు వ్యవసాయోత్పత్తిదృష్ట్యా ప్రాముఖ్యమున్న ప్రైవేటు రంగపు ప్రాజెక్టులు రెండు ఉన్నయ్. ఆ రెండూ ఫెర్టిలైజర్ ప్రాజెక్టులు — ఒకటి కొత్త గూడెం దగ్గర. రెండవది విశాఖపట్నంవద్ద. మొదటిదాని విషయంలో హిందూస్తాన్ ఎరైడ్ కెమికల్స్ లిమిటెడ్ అనే కంపెనీ ఇప్పుడే రిజిస్టరు అయింది. నిర్మాణ కృషిని అరంభించేందుకై వారికి ఒక వెయ్యి ఎకరాలభూమిని ఇవ్వటం జరిగింది. విశాఖపట్నం దగ్గర కొరమాండల్ ఫెర్టిలైజర్సు పనికూడా సమర్థంగా సాగుతోంది. ఉత్పత్తి 1966 ఉత్తరార్థంలో ప్రారంభం కావచ్చునని అనుకుంటున్నాం.

పూర్వ నిర్ణయం ప్రకారం ఈ ఏడాది రామచంద్రిలో ఆంధ్ర పేపర్ మిల్సు వ్యవహారాలను చూసేందుకై ఒక కాయింట్ స్టాక్ కంపెనీ ఏర్పాటు చేయబడింది. ఈ కంపెనీ రాష

కార్మిక రంగం

మన పరిశ్రమలు

బీహార్ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి

ప్రయివేటు - ప్రభుత్వ రంగాల ఘర్షణ; కార్మికోద్యమ సమస్యలు

భారత యూనియన్ అంతటిలోకి పరిశ్రమలు భారీఎత్తున అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం బీహార్.

ఆనవాయితీగా దేశీయ గుత్త పెట్టుబడిదారీ వర్గం ఆ రాష్ట్రంలో బలీయంగా స్థిరపడివుంది. ఆ రాష్ట్రంలోనే బాగా వెనుకబడిన ప్రాంతాల్లో కొత్తగా అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలు వెలుస్తున్నవి. ఫలితంగా ప్రభుత్వ ప్రయివేటు రంగాలమధ్య జరిగే ఘర్షణకు ఆ రాష్ట్రమే కేంద్రమౌతున్నది.

వెనుకబడిన ప్రాంతం, అతి వేగంగా నరికొత్త పరిశ్రమలు అభివృద్ధి చెందుతూ వుండటంతో అనేక భాషలకూ, కులాలకూ మతాలకూ, చెందిన కార్మికవర్గం పెరుగుతూవుంది తత్ఫలితంగా అనేక క్లిష్ట సమస్యలు ఉత్పన్నమౌతున్నవి

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సతీష్ లూంబా యీ వ్యాసంలో ఆ సమస్యలను చర్చించి, కార్మికోద్యమ పాత్రను వివరించారు. —సం.

బీహార్ క్రమేణా మనదేశ మంతటికీ పెద్ద పారిశ్రామిక రాష్ట్రంగా రూపొందుతూ వుంది. జంషెడ్‌పూర్ ఉక్కు కర్మాగారం, తక్కెర పరిశ్రమ, యురియా, ధన్‌బాద్ బొగ్గు గనులుగాక ఆ రాష్ట్రంలో అనేక కొత్త పరిశ్రమలు వెలిశాయి బెర్మా - గిరిడీ ప్రాంతంలో జాతీయ బొగ్గు పరిశ్రమ అభివృద్ధి సంస్థ (యన్.సి.డి.సి) ఆధ్వర్యాన అనేక బొగ్గుగనులు వున్నవి. ఈ ప్రాంతంలోనే సోవియట్ యూనియన్ సహాయంతో ఒక బొగ్గుగుద్ది కర్మాగారం యేర్పాటవుతూంది. అనేకంగా కొత్తగనులత్రవ్వకమూ జరుగుతూ వుంది. బరౌనీ నూనెశుద్ధి కర్మాగారంలో వుత్పత్తి ప్రారంభమైనది హాటియా ప్రాంతం పెద్ద పారిశ్రామిక కేంద్రంగాఅభివృద్ధిచెందుతూ వుంది. బొకారో ఉక్కు కర్మాగారం కూడా ఈరాష్ట్రంలోనేనిర్మాణంకానున్నదిమనదేశంలో వున్న ఒకే ఒక రాగి గని ఈ రాష్ట్రంలోని మఠ్‌ఏలా అనే చోట వుంది. డుంక్‌పాని అనే చోటా, దాల్మియా నగర్ లో నూ సిమెంటు పరిశ్రమ వుంది. చిర్కుండా లో ఫైర్‌బిక్స్ తయారు చేసే ఒక ఫ్యాక్టరీ వుంది ఇలాంటివే ఇంకా చిన్న వీ, పెద్దవీ ఈ రాష్ట్రంలో అనేక పరిశ్రమలు వెలుస్తున్నవి.

బీహార్ రాష్ట్రంలో పరిశ్రమాభివృద్ధికి అపారమైన అవకాశాలున్నవి. వాటి వినియోగంలో పరిశ్రమాభివృద్ధి జరుగుతూందికూడా అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థలోని అవకతవకలూ, వైరుధ్యాలూ అన్నీ యీ రాష్ట్రంలో కొట్టవచ్చినట్లు వ్యక్తమౌతున్నవి.

ఈ రాష్ట్రంలో బొగ్గు యినుము మొదలైన పరిశ్రమల్లో గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థ బాగా ప్రవేశించివుంది తిరిగి యిక్కడే ప్రభుత్వ రంగంలోని పెద్ద కీలక పరిశ్రమలూ వెలుస్తున్నవి. బొకారో ఉక్కు పరిశ్రమకు తాతా కంపెనీవారి జమ్‌షెడ్‌పూర్ కర్మాగారంతోనూ యన్. సి. డి. సి గనులకు, భారతీయ, బ్రిటిష్ గనుల యజమానులతోనూ పెద్ద పోటీ వుంది.

ఈ పోటీ గత కొంచె సంవత్సరాలలో బాగా ఉధృతమైంది. ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి పరచాలనే విధానం అవలంబించడం వల్ల ఈ పోటీ మరింత తీవ్రమైంది. ఈ పోటీ ఫలితంగా ప్రభుత్వ రంగంలోని అనేక కీలక స్థానాల్లో ప్రతిష్ఠిత శేయగలిగారు కూడా

మూలనపడివున్న యంత్రాలు

ప్రభుత్వ రంగం పైన ప్రయివేటు యజమానులవాడి యెలాసాగుతున్నదో వివరిం చేటందుకు ఒకటి రెండుఉదాహరణలుచెబితే సరిపోతుంది. యన్. సి. డి. సి. వాడు తెప్పించిన లక్షల రూపాయల విలువైన యంత్రాలు పని లేకుండా అలనా పాలనా లేనిస్థితిలో మూలపడివుంటున్నవి. ఆ సంస్థకింద వున్న గనుల్లో వని చేస్తున్న యంత్రాల మరమ్మత్తులు గూడా సరిగా లేవు అందువల్ల అవి తరచు నిలిచి పోతున్నవి.

ఈ పరిస్థితిని సాకుగా తీసుకొని ప్రభుత్వ రంగమంటే 'అసమర్థత' కు పర్యాయపదం అయినట్టుగా ప్రయివేటు యజమానులు తమ యిష్టం వచ్చినట్లు ప్రచారంచేస్తున్నారు.

ప్రయివేటురంగం పరిశ్రమలకు బ్రిటిష్, అమెరికన్‌వారల అండగ డగున్నవి ప్రభుత్వ రంగానికేమో సోవియట్, హంగేరీ, జకోస్లావేకియా దేశాల తోడ్పడుతున్నవి.

వెనుకబడిన ప్రాంతాలు; సమస్యలు

బరౌనీ, హాటియా, బొకారో మూడూ చాలా వెనుకబడిన ప్రాంతాలు, నాగరిక ప్రపంచానికి దూరంగా వెలివేయబడ్డట్లు వుంటూ వచ్చిన ప్రాంతాలివి ఇక్కడ సరికొత్తగా భారీ ఎత్తున ఉక్కు, నూనె టి పరిశ్రమలు యేర్పడ్డతో ఈ ప్రాంతాల రూపురేఖలే మారిపోతున్నవి.

జమ్‌షెడ్‌పూర్‌వంటి పాత పరిశ్రమలతో పాటే, ఈ కొత్త ప్రాంతాల్లోనికి గూడా పలు భాషలు మాట్లాడే కార్మికవర్గం వచ్చి చేరుతున్నది.

ఈ పరిణామంవల్ల ఒక కొత్తరకపారిశ్రామికవర్గం రూపురేఖలు తీర్చిదిద్దుకుంటూ వుంది. దినిపోవాలే అనేక సరికొత్త సంపర్కనలు, సమస్యలు ఉత్పన్న మవుతున్నవి.

ఈ రకమైన నూతన పరిణామాలు అతివేగంగా జరిగిపోతున్న యీప్రాంతంలో కార్మికోద్యమం చాలా ప్రముఖమైన, కీలకమైన పాత్రను నిర్వర్తించాల్సి వుంటు ది.

ఐ. యన్. టి యు. సి

బీహార్ రాష్ట్రం తమకు చాలా బలీయమైన ప్రాంతమనీ, ఆ రాష్ట్రంలో తమదే మెజారిటీ అనీ ఐ.యన్. టి యు సి వాడు చెప్పుకుంటూ వుంటారు. వారికి ప్రభుత్వ మద్దతుతోబాటు, ప్రయివేటుపరిశ్రమదారుల అర్థబలమూ, అంగబలమూ కూడా వుంది. జమ్‌షెడ్‌పూర్‌లోను గని ప్రాంతాల్లోనూ యితర ప్రభుత్వ పరిశ్రమల్లోనూ గుర్తింపు పొందిన కార్మికసంఘాలు వారివే. అనేక ప్రాంతాల్లో సభ్యత్వం లేకపోయినా, సంఘంలో శూన్యమైనా వారి యీ ప్రతిష్ఠత్తి చెలామణీ అవుతూనే వుంది.

ముఠా తగవులు

అన్ని రాష్ట్రాల్లోనూ ఐ. యన్. టి. యు సి.లో ముఠాతగాదా లున్నవి, అయితే యీ రాష్ట్రంలో అవి పరాకాష్ఠ నందుకున్నవి.

జంషెడ్‌పూర్‌లో మైకెల్ జాన్‌కు (ఈయనే ఐ. ఎన్ టి. యు. సి. ప్రముఖుడు) తాతా కంపెనీ యజమానులతోబాటు మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద యా పత్తాను కూడా వుంది.

అయితే శ్రీ కె. బి. సహాయ్ ముఖ్యమంత్రి అయిన దరిమి లాతమ స్వంత జిల్లా అయిన హజారీబాగ్ జిల్లాలోని రామ్‌గఢ్ ప్రాంతంలో ఐ ఎన్ టి యు. సి గ్రూపువేర్పాటుచేసుకొన్నారు. ఈ రెండు గ్రూపుల మధ్య నిర్విరామంగా సంఘర్షణ జరుగుతూంది, ఇది ఈ మధ్యనే సమ్మెరూపు పెల్కొంటం పనేలాకోడక్కు దారితీసింది.

యూనియన్లగుర్తింపుసమస్య

పెల్కొ కంపెనీలో యీ రెండు గ్రూపుల మధ్య యూనియన్ గుర్తింపు సమస్యమీద పెద్ద సంఘర్షణలు జరిగాయి తాతా, కంపెనీ యజమాని శ్రీ జె. ఆర్. డి, తాతా ముఖ్యమంత్రి సహాయ్ దాసాటంగా రద్దుకొక్కాడు. తాతా, మైకేల్‌జాన్‌పక్షం వహించాడు ముఖ్యమంత్రి ఎడుటి పక్షం కొమ్ము కాశారు

తాతా తమ కంపెనీని లాకౌట్ చేశారు. సహాయ్ ఎక్షీయులు సమ్మెచేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా యే ఒక్క కార్మికుణ్ణీ పనిలోనుంచి తీసివేయడానికి వీల్లేదని శ్రీ సహాయ్ దేశరక్షణ చట్టంక్రింద ఉత్తర్వు జారీచేశారు కేంద్ర పారిశ్రామిక సలహాసమితి సమావేశంలో శ్రీ తాతా ముఖ్యమంత్రిదర్యాప్తు విరమించాడు. ముఖ్యమంత్రి కానసభలో తాతాను ఘాటుగా విమర్శించారు.

అటు యజమానికిగానీ, యిటు ముఖ్యమంత్రికిగానీ. వారి గ్రూపు అనుచరులకు గానీ, పారిశ్రామిక సంబంధాలను కాపాడాలనే యోచనే లేకపోయింది. కార్మికులను వేధిస్తున్న కరువు సత్యం సవస్యగాని, చాలాకాలంగా అపరిష్కృతంగా వున్న యీ క్రిమెంట్ల సమస్యగానీ యే ఒక్కరికీ పట్టలేదు.

గనుల ప్రాంతంలో

ఈ రాష్ట్రంలోని బొగ్గుగనుల ప్రాంతంలోనూ యిదే పరిస్థితి. ఇక్కడకూడా ఐ ఎన్ టి యు. సి. లో రెండు ముఠాలు పని చేస్తూ వున్నవి యజమానుల ప్రాపకం జాన్ అధ్యక్షత వున్న గ్రూపుకే వు ది, ముఖ్యమంత్రి అనుచరులది అనధికారసంస్థ ఈరెంటికీమధ్య సంఘర్షణలు నిత్యకృత్యమైనవి.

హాటియా పారిశ్రామిక ప్రాంతంలోనూ యిదే పరిస్థితి.

పూర్వం బీహార్ రాష్ట్రంలో సర్వసాధారణంగా కార్మికవర్గం యజమానులగు దాదాపు లను మాత్రమే యెదుర్కొనవలసి వస్తుండేది. ఈ నాడు ఐ యన్. టి. యు సి. ముఠా తగాదాలమధ్య కార్మికవర్గం నలిగిపోతున్నది.

ఉభయ ముఠాలు పరస్పరం దెబ్బలాడుకోవడంతోనే సరిపెట్టుకోక, దాసా రాష్ట్ర దురభిమానాలను గూడా రెచ్చగొడుతున్నవి.

ఈ కుమ్ములాట ఆధారంగా పూర్వం

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ సతీష్ లూంబా





రాంచీలోని భారీ యంత్ర నిర్మాణ పరిశ్రమ దృశ్యాలు

జెక్ దేశంలో కార్మికుల గృహ వసతి

సోషలిస్టు రాజ్యమైన జకోస్లోవేకియాలో 1948 సంవత్సరందరిమిలా 2,77000 కార్మిక కుటుంబాలకోసం గృహాల నిర్మాణం జరిగింది. తమ స్వంతంగా యిండ్లు కట్టుకొనగోరే కార్మిక కుటుంబాలకు పారిశ్రామిక సంస్థల నుండి, వ్యవసాయ సహకార సంఘాల నుండి 15 వేల మొదలు, 25 వేల మార్కులు (జెక్ నాణెం)వరకు వడ్డీలేకుండా రుణంలభిస్తుంది.

ఈ యిండ్లను, వారి పని ప్రాంతాలకు అందుబాటులో నిర్మించుకోవాలనే ఒక్క షరతు తప్ప మరెలాంటి నిర్బంధాలూ వుండవు.

అయా సంస్థలిచ్చే రుణంగాక అదనంగా అవసరమైన సొమ్మును ప్రభుత్వ పేపింగ్స్ బ్యాంక్‌నుండి పొందవచ్చు. ఈ బ్యాంక్‌నుండి తీసుకునే రుణాన్ని సంవత్సరానికి 2 7 శాతం చొప్పున 30 సంవత్సరాల్లో తీర్చుకొనవచ్చు

స్వంత గృహాల నిర్మాణ పథకం క్రింద తమ పారిశ్రామిక సంస్థలనుండీ, వ్యవసాయ సహకార సంఘాలనుండే రుణాలుపొందే కార్మికులు, అయా సంస్థల్లో 10 సంవత్సరాల పాటు ఉద్యోగం చేస్తే వారు పుచ్చుకున్న రుణాన్ని పూర్తిగా మాఫీ చేయడం జరుగుతుంది.

(జెక్ "చేదోయూనియన్స్" పత్రిక నుండి)

ఖమ్మం సమీపంలో రాగిగనుల అన్వేషణ

శ్రీ కుమారన్ ప్రశ్నకు గనుల మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

ఖమ్మం జిల్లాలోని మల్లారం ప్రాంతంలో రాగి నిలవల పరిశోధనకోసం అదనపు సిబ్బంది నియామకం జరిగిందనీ, 22 బోర్లు త్రవ్వకాలు జరిగాయనీ, గనులశాఖా మంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డి యీ నెల 18 వ తేదీన రాజ్యసభలో శ్రీ పి. కె. కుమారన్ (ఆంధ్ర) అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు

ఎలక్ట్రిక్ సిగ్నల్ యంత్రాల ఫ్యాక్టరీ

సికింద్రాబాద్‌లో ఎలక్ట్రికల్ సిగ్నలింగ్ యంత్రాలనుతయారుచేసే ఒక ఫ్యాక్టరినిర్మించడానికి యీ సంవత్సరం మార్చి 31 వ తేదీ గడువుపెట్టి టెండర్లు పిలవడం జరిగిందనిరైల్వేమంత్రి శ్రీ కుమారన్ అడిగిన మరో ప్రశ్నకు జవాబిచ్చారు

ఈ ఫ్యాక్టరీ నిర్మాణం 1965-66 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించబడి ఒక సంవత్సరంలో పూర్తి అవుతుందని కూడా మంత్రి చెప్పారు

తారల అర్హతల పోటీ

బొంబాయి, ఫిబ్రవరి 22

కొత్త సినిమా తారలకోసం బొంబాయిలోని 12 మంది ప్రముఖ సినిమా నిర్మాతలూ, స్థానిక సినిమా పత్రిక సినిం పేర్ దేశవ్యాపితంగా అర్హతల పోటీ నిర్వహిస్తున్నారు.

సరైనరకాల నూళ్ళను సొసైటీలకు సప్లయి చేయండి

రేపల్లె తాలూకా చేనేత సొసైటీల సంఘ తీర్మానం

కనగాల, ఫిబ్రవరి 22

ప్రాథమిక చేనేత సహకార సంఘములకు కావలసిన 40-60-80 నెంబర్ల నూళ్లు నాణ్యమైనవి ఆంధ్ర దేశ చేనేత సహకార సంఘము నూలు డిపోలో లభించనందున నాసిరకముల నూలుతో తయారుచేసిన వస్త్రములు నాణ్యంలేక, వస్త్రముల విరుదల మందగించినందున, కుమారన్, వసోపీర్, ఇండియన్ కాటన్ మొదలగు నాణ్యమైన రకములు నూళ్లు సప్లయి చేయవలసినదిగా పెస్కో పెబ కమీషనరునూ ఆంధ్ర దేశ చేనేత సహకార సంఘమువారినీ కోరుతూ గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా చేనేత సహకారసంఘముల యూనియన్ కార్యవర్గం తీర్మానించింది.

గుంటూరుజిలా రేపల్లె తాలూకా చేనేతసహకార సంఘముల యూనియన్ కార్యవర్గ సమావేశ యూనియన్ అధ్యక్షులు శ్రీ రాదాబత్తుని గురుమూర్తి అధ్యక్షతన అయిలవరం చేనేత సహకార సంఘ ఆవరణలో జరిగింది రాదాబత్తుని గురుమూర్తి శ్రీ జొన్నాదుల చలపతిరావు వంచుమూర్తు గోవర్ధనస్వామి గార్లు సొసైటీలకు గల సూళ్ళ యిబ్బంది గూర్చి మాట్లాడారు.

ప్రాథమిక చేనేత సహకార సంఘముల వస్త్రములు కొనుగోలుపై ఆంధ్రదేశ చేనేత సహకార సంఘంవారు కమీషను రూపాయకు ఐదు నయాపైసలు తగ్గకుండగా కమీషన్‌ను యివ్వవలసినదిగా కోరుతూ తీర్మానించాము.

నార్లవ ప్రణాళికలో చేనేత మగ్గాల ప్రవేశాన్ని నిలుపుదల చేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వం వారిని కోరుతూ తీర్మాని చారు.

రాజమండ్రిలో తెలుగు దివ్యజ్ఞానసమాజ సభ

రాజమండ్రి, ఫిబ్రవరి 18

దివ్యజ్ఞాన సమాజం తెలుగు ప్రదేశేన్ 47 వ వార్షిక మహాసభలు ఈనెల 13 14 తేదీలలో ఇక్కడ నాళంవారి సత్రంలో శ్రీ అవసరాల రామారావు అధ్యక్షతను జరిగాయి.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పైండా వెంకట నారాయణ వివిధజిల్లాలనుండి వచ్చిన సుమారు 170 మంది ప్రతినిధులకు, సదస్యులకు స్వాగతం చెప్పారు.

దివ్య జ్ఞాన సమాజం భారతీయుల ప్రధాన కార్యదర్శిని శ్రీమతి రాధా బుర్నియర్ జీవిత లక్ష్యం" "కార్యావరణలో యోగం" అనే విషయాలపై ప్రసంగించారు.

14 వ రాత్రి శ్రీమతి కర్వాణి భాగవతాదిత్య కుచేలోపాఖ్యాన హరికథ చెప్పారు (యి.పి)

మద్రాసు ముఖ్యమంత్రిని బెదిరిస్తూ జాబులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

మద్రాసుముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలాన్ని చంపివేస్తామంటూ అజ్ఞాతవ్యక్తులెవరో బెదిరింపు లేఖలు రాస్తున్నారని మదురై నుండి ఎన్నికైన కాంగ్రెసు సభ్యుడొకాయన నేడు లోక్‌సభలో చెప్పాడు

తనను గూడా భాషా ఆందోళన సందర్భంగా ద్రోహి అనివిమర్శిస్తూ కొన్ని వుత్తరాలొచ్చాయని ఆయన చెప్పాడు.

రేడియో యంత్రంకోసం రష్యాతో సంప్రతింపులు

వెయ్యి కిలోవాట్ల మీడియం వేవ్ ప్రసార యంత్రాన్ని కొనే విషయం రష్యాతో సంప్రతింపులు జరుగుతున్నవని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయ లో చెప్పారు.

యుగోస్లావియాగూడా ఇలాంటి యంత్రమే ఒకదానిని అమ్మజూపింది. మన ప్రసార అవసరాలదృష్ట్యా పాలేకిక అంశాలను ప్రస్తుతం పరిశీలిస్తున్నామనీ త్వరలోనే యీ కొనుగోలు విషయం నిర్ధారణ జరుగుతుందనీ ఆమె చెప్పారు

నాగా తిరుగుబాటు దారుల సమస్య

నాగా తిరుగుబాటుదారు లెవరూ తమను లండన్ వెళ్ళేందుకు అనుమతిందవలసిందని గానీ, పోనూ భారత దేశానికి రానిమ్మనిగానీ ప్రభుత్వాన్ని కోరలేదని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ఒక సభ్యుని ప్రశ్నకు జవాబిచ్చారు.

గుత్తపెటుబడులపై 'ప్రావా' వ్యాఖ్య

భారతదేశంలో గుత్తపెట్టుబడుల పెరుగుదల గురించి 'ప్రావా' పత్రికలో ఇటీవల వెలువడిన కొన్ని వ్యాఖ్యలకు సోవియట్ ప్రభుత్వంతో సంబంధంలేదని తెలియజేయబడిందని విదేశాంగశాఖా మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

సిక్కింలోనికి చైనావారి జొరబాటు

గత సంవత్సరం డిసెంబర్ మాసంలో రెండు దఫాలుగా చైనా సైనికులు సిక్కిం భూభాగంలోకి జొరబడ్డారని రక్షణమంత్రి శ్రీ చవాన్ ఒకటి ప్రశ్నకు జవాబిచ్చారు.

పాకిస్తాన్ తప్పింపులు

డిసెంబర్ 24 ఫిబ్రవరి 15 వ తేదీలమధ్య కాలంలో పాకిస్తాన్‌వారు జమ్మూ కాశ్మీర్‌లో 390 సార్లు కాల్పుల విరమణ ఉల్లంఘనాన్ని పుల్లంఘించారు. అని ఆయనే మరొకదగిగిన ప్రశ్నకు సమాధానం యిచ్చారు.

అణుచ్ఛత్రం సమస్య

చైనా అణ్వస్త్ర దాడినుండి రక్షణకల్పించవలసిందిగా అణ్వస్త్రాలు కలిగిన అగ్రరాజ్యాలనుగానీ, అణ్వస్త్రాన్ని అరికట్టే దుకు పనకరించమని అనేయా, ఆఫ్రికారాజ్యాలనుగానీ కోరడం జరగలేదని శ్రీమతి లక్ష్మీమీనన్ లోక్‌సభలో చెప్పారు.

ప్రధాని యిటీవల బ్రిటన్ సందర్శించినప్పుడు యీ సమస్యను సాధారణరూపంలో మాత్రమే ప్రస్తావించడం జరిగిందని ఆమె అన్నారు.

అబ్దుల్లా పాస్‌పోర్టు

షేక్ అబ్దుల్లాకు కొడి అరేబియా, ఇరాన్, ఇరాక్, జోర్డాన్, అరబ్ రిపబ్లిక్, ఏథెన్, లెబనాన్, అఫ్ఘనిస్తాన్, అల్జీరియా దేశాలకూ, ఒక్క పోర్చుగల్ మినహా మిగతా యూరపియన్ దేశాలన్నింటికీ వెళ్ళేటందుకు పాస్‌పోర్టు మంజూరు చేయటం జరిగిందని శ్రీమతి లక్ష్మీమీనన్ లోక్‌సభలో తెలియజేశారు.

ఆయన వెంట మరో నలుగురు వ్యక్తులకు కూడా పాస్‌పోర్టు యివ్వబడింది. హజ్ యాత్రకు వెళ్ళేవారికి వెయ్యిరూపాయల చొప్పునా, యితర దేశాలకు వెళ్లేవారికి తలకు 6000 రూపాయల చొప్పునా సాధారణంగా అనుమతింపబడే సమాంతరంలోనే వారికి గూడా మారకద్రవ్యం అనుమతింపబడిందని ఆమె చెప్పారు.

తెనాలిలో శ్రీ భరద్వాజ ఆయుర్వేద కోఆపరేటివు ఫార్మసీ అండ్ స్టోర్సులిమిటెడ్ ఆధ్వర్యాన ఆయుర్వేద ఔషధవిజ్ఞానసభ ఫిబ్రవరి 26 తేదీ సాయంత్రము 3 గంటలకు జరుగుతుంది. సభను మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్యగారు ప్రారంభిస్తారు.

"Account Test - Executive Officers, Part I, II, P W. D & Zilla Parishad tests Postal Tuition offered prospectus Free-Apply Account Test Institute, Madras-8"

అజీర్ణము వల్ల ఎందుకు బాధ పడతారు?



హ్యూలెట్స్ మిక్స్చర్

వాడి త్వరగా నివారణను పొందండి

ఎడతెరిపిలేని వని మరియు వింత జీర్ణశక్తి మెడగ్రుట్టి అకరిని పోగొట్టి మందకొడితనాన్ని కలిగిస్తాయి హ్యూలెట్స్ మిక్స్చర్ అతిత్వరగా దీర్ఘ నివారణను కలిగించును కడుపులో ఇది రక్షణ పూతగా ఏర్పడుతుంది బాధ కలిగించే ఆమ్ల రసమును పరిపరచి తిన్న ఆహారము జీర్ణించుటకు ఉపకరించును హ్యూలెట్స్ మిక్స్చర్ వంటివల్ల జీర్ణశక్తి రోగములు కూడా మంచివి విరేచనములకు సర్వమందు కలిగిన హ్యూలెట్స్ మిక్స్చర్‌ను వాడండి

హ్యూలెట్స్ మిక్స్చర్ జీర్ణశక్తికి ఉపకరించును

C. J. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
36/A నయనియప్ప నాయక్ స్ట్రీట్
మద్రాసు-3

ప్రపంచ కార్మికోద్యమం

ప్రపంచ కార్మికులారా ఏకంకండి!

ప్రపంచ కార్మిక సమాఖ్య ఆరవ మహాసభ సన్నాహాలు

ప్రపంచ కార్మిక సమాఖ్య ఆరవ మహాసభ ఈ సంవత్సరం అక్టోబరు 8 నుండి 22 వ తేదీవరకు పోలెండు రాజధాని వార్సాలో జరిపేటందుకు నిర్ణయమైంది. సమాఖ్య అంతర్జాతీయ బ్యూరో యిటీవలనే మాస్కోలో సమావేశమై మహాసభ సన్నాహాలను ప్రారంభించింది.

సోషలిస్టు, పెట్టుబడిదారీ నవస్వతంత్ర దేశాలతో సహా పలవ, అధీన దేశాల కార్మికోద్యమ ప్రతినిధులుగూడా వందల సంఖ్యలో యీ మహాసభలో పాల్గొంటారు స్వేచ్ఛాయుతమైన, యీ మహాసభ ప్రజాస్వామిక వేదికపై వారంతా తమ ఉద్యమానుభవాలను పరస్పరం వెల్లడించుకుంటారు. ఒకరోజుల అనుభవాలనుండి గుణపాఠాలను స్వీకరిస్తారు.

సమాఖ్య అనుబంధ సంఘాలన్నీ వెంటనే ఈ మహాసభకు సన్నాహాలు ప్రారంభించి వుంటాయి. ఈ సన్నాహాలలో యీ క్రింది రెండు అంశాలపై కేంద్రీకరించి పని చేయాలి.

* అణుయుద్ధ ప్రమాద ప్రతి ఘటనకు ఆయుధాల పోటీకి వ్యతిరేకం గానూ శాంతి కోసం, జాతీయ విముక్తి ఉద్యమాల సమర్థనకు కార్మికవర్గ జీవిత పరిస్థితులనూ, పని పరిస్థితులనూ మెరుగుపరిచేటందుకు కృషి

గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థపై జరిగే కార్మికవర్గపోరాటంలో ఐక్యతా సాధనకూ, ఆ పోరాటాన్ని పటిష్టంచేసేటందుకూ కృషి.

ఈ మహాసభకు సన్నాహాలు జరిపే సందర్భంగా అనుబంధ సంఘాలన్నీ, ప్రాంతీయ స్థాయిలోనూ అంతర్జాతీయ స్థాయిలోనూ వర్గ బహుళ కార్యావరణను పెంపొందించాలి. కార్మికోద్యమాన్ని మరింత ఉన్నత స్థాయికి అభివృద్ధిపరచాలి. అంతర్జాతీయ దృష్టితోపీడిత ప్రజల హక్కులకోసం ప్రమాదాలకోసం రాజీలేని పోరాటాలు జరపాలి. సామాజ్య వాదానికీ గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థకూ వ్యతిరేకంగా జరుగుతున్నపోరాటాల్లో జాతీయవిముక్తి కోసం, సామాజిక అభ్యుదయంకోసం జరిపే ఉద్యమాలలోనూ, ఆ ఉద్యమాల క్రియాశీలతలోనూ, వాటి స్వభావంలోనూ యీమహాసభ ద్వారా అంతర్జాతీయ కార్మికోద్యమ సంపదనాన్ని పెంపొందించాలనే ఆశయం వ్యక్తం కావాలి.

20 సంవత్సరాల క్రితం యీ సమాఖ్య 6 కోట్ల 50 లక్షల సభ్యత్వానికి మాత్రమే ప్రాతినిధ్యసంస్థగా వెలిసింది. సమాఖ్య సభ్యత్వం యీనాడు 15కోట్లు, అన్నిఖండాలకు వ్యాపించిన యీ మహోద్యమానికి ప్రతినిధులుగా 500 మందికిపైగా కార్యకర్తలూ, ప్రముఖ ఉద్యమ నాయకులూ యీ మహాసభకు హాజరుకాగలరని ఆశ పడబడుతూవుంది

ఇల్లెందు గనుల్లో సమ్మెబ్యాలెట్

కొత్తగూడెం, ఫిబ్రవరి 22

ఇల్లెందుగనుల్లో బోనస్ సమస్యపై యీ నెల 19, 20 తేదీలలో సమ్మె బ్యాలెట్ యధేచ్ఛగంతంగా జరిగింది.

మొత్తం 6,266మంది కార్మికుల్లో సమ్మెకు వ్యతిరేకిస్తూ ఓటుచేసిన వారిసంఖ్య 128 మాత్రమే.

రైలుబండ్ల ప్రమాదంలో 9 మంది మరణం

పోర్టయిల్‌సీ(స్వీడన్), ఫిబ్రవరి 20

ఇక్కడ ఒక మామూలు పాసింజర్ రైలుతో ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనగా 9 మంది మరణించారు 50 మందికి పైగా గాయాలు తగిలాయని పోలీసులు తెలియజేశారు.

విద్యుచ్ఛక్తికార్మికుల అఖిల భారత సభ

నాగపూర్‌లో మార్చి 14-16 తేదీల్లో

మార్చి 14-16 తేదీల్లో అఖిల భారత విద్యుచ్ఛక్తి పరిశ్రమ కార్మికుల మహాసభ నాగపూర్‌లో జరిపేటందుకు మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు కార్మిక సమాఖ్య నిశ్చయించింది.

విద్యుచ్ఛక్తి పరిశ్రమలో పనిచేసే కార్మికులకోసం ప్రత్యేక వేజ్‌బోర్డు డిమాండుతో పాటు అఖిల భారత స్థాయిలో యీ పరిశ్రమ కార్మికుల కోర్కెలను రూపొందించడం కూడా యీ మహాసభ లక్ష్యం.

దేశమంతటా విద్యుత్ పరిశ్రమ విస్తరిస్తూవుంది. రాష్ట్రాలవారీగా కార్మిక సంఘాలు గూడా పనిచేస్తూనే వున్నవి. ఈ ఉద్యమానికి అఖిల భారత స్థాయిలో, ఆయా ప్రాథమిక సంఘాల అనుబంధంతో నిమిత్తం లేకుండా ఒకే ఒక సమాఖ్య నిర్మాణంచేసే విషయాన్ని గూడా ఈ మహాసభ చర్చిస్తుంది.

ఈ మహాసభలో పాల్గొనగోరే సంఘాలు యీ క్రింది చిరునామాకు వ్రాసి సమాచారం తెప్పించుకోవచ్చు:

శ్రీ ఎ బి బర్ధన్, ప్రధాన కార్యదర్శి,
మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు వర్కర్స్ ఫెడరేషన్,
44, బిజ్లీఘర్ నగర్, నాగపూర్.

కార్మిక చట్టాన్ని అమలు జరపని ఇల్లెందు హోటల్ యజమానులు

ఇల్లెందు, ఫిబ్రవరి 20

అమ్మంజిల్లా ఇల్లెందులో పెద్దవి, చిన్నవి కలిసి సుమారు 15 హోటళ్ళు ఉంటాయి ఈ హోటల్స్‌లో 5 మందిమొదలు 18 మంది కార్మికులు పనిచేస్తూ వుంటారు. అన్ని హోటళ్ళలో కలిసి సుమారు 70 మంది కార్మికులు, నిరవధి శేటగిరీలవారు పనిచేస్తూ యున్నారు ఈ కార్మికులచేత యజమానులు, రోజుకి 11, 12గంటలు పనిచేయించుకొంటున్నారు కార్మికులకు వారాంతపు సెలవులు, పండుగ సెలవులు క్యాజువల్ సెలవులు నిక్కుసెలవులు ఏవీ యివ్వడం లేదు.

ప్రభుత్వము ప్రకటించిన కనీస వేతనాలు దట్టాన్ని అమలుచేయక చాల తక్కువ జీతాలు యిస్తూ యున్నారు. షాప్ అక్ట్ ప్రకారం రిజిష్టర్లు కూడ ఉంచటలేదు. అడిగిన కార్మికుని పనిలోనుండి తొలగించడం సాధారణం ఈ పరిస్థితి లేబరు ఇన్‌స్పెక్టర్ (కొత్తగూడెం) ఈ విషయములను దృష్టిపెట్టగా వదిలి వేస్తూ యజమానులకు అనుకూలంగ ప్రవర్తించుచున్నారని యిట్టటి కార్మికులు ఆందోళన చెందుచున్నారు.

శ్రీహరిరావుగారికి పుత్రికా వియోగం

బందరు, ఫిబ్రవరి 18

బందరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ మోదుమూడి శ్రీహరిరావుగారి ద్వితీయ పుత్రిక చి॥ సూర్యకుమారి (12 సం॥

రేడియో

శుక్రవారం, ఫిబ్రవరి 26
శక 1886 ★ వాలుగు 7

విజయవాడ

347.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం: ప్రసార విశేషాలు: 6-40 అం. వా: 6-45 భక్తి రంజని - హైరిలే, 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా; 7-15 తూనెలపాట. 7-20 గాంధీమార్గము: 7.45 వయోలిన్, మృదంగం: 8.00 అం. వా: 8-15 హైరిలే; 8-30 హైరిలే. వలె. 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 గానమధుర; 11-45 మాధ్యమిక పాఠశాలకు; 12-15 వార్తలు - వ్యాఖ్యలు; 12-30 కార్మికులకు: 1 00 వనితావాణి: 1.40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థులకు. 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 మ. రిలే: 7-45 మ. రిలే, 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున: 9-30 సాహిత్యవందిని: 9-45 వయోలిన్, మృదంగం: 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 భక్తి రంజని: శంకు వదన: 6-55 సూక్తిముక్తావళి: బురాన్-ఇ-పెరీన్: 7-00 తె. వా; 7-15 సంకీర్తనం - భక్తిపాటలు: 7-20 గాంధీమార్గము. 7-45 ఎస్. ఎ. మహమ్మద్‌కర్: అయాల్: 8-00 అం. వా: 8-15 లలిత సంగీతం: కె. వి. కె. మోహన్‌రాజు: 8-30 కె. ఆర్. ప్రేమ. కె. ఆర్. గోదామణి. 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 వి. రిలే: 12-15 హై. వి. వలె: 12-30 వి. రిలే: 1-00 వనితావాణి వి. రిలే: 1-40 హిం. వా: 1-50 తె. వా. 2-00 వాతావరణ సూచన. చిత్రసీమ. 2-10 ఉ. వా: 2-20 ముద్ద సంగీత్ : ఎస్. ఎ. మహమ్మద్‌కర్. 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము 6-20 హై. వి.వలె: 7-00 తె. వా: 7-15 హై. వి వలె: 7-30 ఆదార్య మహవీర్ ప్రసాద్ ద్వివేది : ప్రసంగం (హిందీ): సుమిత్రానంద్ పంత్: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 సాహిత్యవందిని. వి.రిలే; 9-45 ఎస్. ఎ. మహమ్మద్‌కర్ : అయాల్: 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి. జన గణమన.

హైదరాబాద్ - బి

కడప

265.5 మీ (1130 కిలోహెర్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సాయంత్రం 6-30 నుండి రాత్రి 9-30 వరకు

38.42 మీ (8355 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె: 7-45 సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్.)

8-00 హై. ఎ. వలె: 9.00 సమాప్తి

42.02 మీ (7140 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11.45 హై. ఎ. వలె. 12-15 లలితసంగీతం, 12-30 హై.ఎ.వలె: 2-10 ద్వారంవెంకటస్వామినాయుడు: వయోలిన్: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు. 7-30 మ. రిలే: 7-45 మ. రిలే: 8-55 హై. ఎ. వలె: 9-15 లయవిన్యాసం. 9-30 హై. ఎ. వలె: 9-45 తె. ఆర్. ప్రేమ. కె. ఆర్. గోదామణి: 10-30 హై. ఎ. వలె: 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోహెర్జ్.)

80.98 మీ (4920 కిలోహెర్జ్.)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం: 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి: 7-30 నాదస్వరం: 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

4190 మీ (7160 కిలోహెర్జ్)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు. 12-30 మా॥ పాఠశాలకు: 1-00 మాదర్ విగిస్కీ-ఫ్రీలకు. 1-30 అం. వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా: 2-00 మధుర గీతం: 2-10 ఉన్నత పాఠశాలకు: 2.40 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 అం. వా. 6-05 ప్రాంతీయ తెలుగిగ్. 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు - ఆంగ్లం: 6-30 కార్యక్రమ వివరణ - తమిళం: 6-35 కె శంకరి అమ్మాళ్: 7-00 తె. వా: 7-15 ఇతర ప్రాంత సంగీతం: 7-30 జయభేరి- రూపకం తెలుగు. 7-45 వోలేటి వెంకటేశ్వర్లు: 8-50 పార్లమెంటు సమీక్ష: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా. 9-15 ఆంగ్లమున: 9-30 ఆంగ్ల ప్రసంగం: 9.40 విరామ సంగీతం: 9-45 పాశ్చాత్యసంగీతం: 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

నెల్లూరుజిల్లా మోటరు లేబరు యూనియన్ జనరలువారీ సమావేశం నెల్లూరు పర్శినెంటు వంపు ఆఫీసులో యీ నెల 13 న జరిగింది. యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ మహమ్మద్ యూసఫ్ అధ్యక్షత వహించారు. ఇటీవల వజీరియా సర్వీసు యజమానులతో యూనియన్‌కు జరిగిన అగ్రిమెంటును ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. రామకోటయ్య వివరించారు.

మురుగుకాల్వల పరిశుభ్రం, రిపేరీలకు డెల్టాప్రజలతహతహ

ఇందుపై తమ కనేక విజ్ఞప్తులదాయని వరదనివారణ సంఘ ఛైర్మన్ శ్రీ మిత్ర ప్రకటన

రాజమండ్రి, ఫిబ్రవరి 22

మురుగుకాల్వలను లోతు చేయించమనీ, వెడల్పు చేయించమనీ పాటలోని వాడికి తీయించి శుభ్రం చేయించమనీ నది, సముద్రంలో కలిసే తావులో నదిగట్లను పెంచమనీ అనేక విజ్ఞప్తుల మూలంగా తమను ప్రజలు కోరారని కేంద్ర ప్రభుత్వం నియమించిన వరద నివారణసంఘ ఛైర్మన్ శ్రీ ఎ. సి. మిత్రా యిక్కడ విలేకరులకు తెలిపారు దక్షిణ ప్రదేశాలకు ఇంకా రానందున ఈ సందర్భంగా వచ్చే నెలలో మరోమారు తాము రావచ్చునన్నారు కేంద్రప్రభుత్వానికి తాము సమర్పించవలసిన నివేదికను మే నెలలో కాక జూన్ నెలలో ఇవ్వవచ్చుననికూడ ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం వరద నివారణ కోసం ఏర్పాటు చేసిన ప్రదేశాల సంఘం తూర్పు గోదావరిజిల్లాలో తమ పరిశీలనను పూర్తి చేసుకొని దవళేశ్వరం వచ్చారు.

ఈ సంఘంలో శ్రీ ఎ సి. మిత్రా (ఛైర్మన్) శ్రీ ఎ. ఎన్. కుమా (మెంబర్, సెక్రటరీ), డా. జి. వి. జోగ్లేకర్, శ్రీ యు ఆనందరావుగారలున్నారు

కమిటీ ఛైర్మన్ శ్రీ మిత్రా 13 న ఉదయం వత్తికల వారితో మాట్లాడుతూ తాము జిల్లాలో కాకినాడ, దిక్కవోలు, ఏలేరు జేసిన్, సెంట్రల్ డెల్టాలు తిరిగి ముడుగునీటి పారుదలకు సంబంధించిన అనేక విషయాలను పరిశీలించామన్నారు.

శ్రీయుతులు ఎ. సి మిత్రా, ఎ. కె దార్ జోగ్లేకర్ గార్లు శ్రీ కె. ఎల్. రావు నియమించిన గోదావరి బ్యారేజ్ కమిటీ పత్యులగుటచే ఆ కమిటీ కార్యదర్శి శ్రీ సి. ఎల్ హాండా రానందున ఆ విషయమై తాము మరోమారు వస్తామన్నారు. అయినా తామెలాగూ వచ్చాము గనుక, గోదావరిపైగల నాల్గు ఆనకట్టలను పరిశీలించామని చెప్పారు.

వారి ఆనకట్ట పరిశీలనలో ఆనకట్టకు పడిన గోతులు, పగుళ్ళు, డామేజీలు అనకట్టలోని దమర్చులను, గోదావరి నీటి అడుగున 30 అడుగుల లోతునుండి తీసిన మట్టి నమూనాలను పరిశీలించారు. ఈ నమూనాలను హైదరాబాద్, పూనాలోగల పరిశోధన కేంద్రాలకు పంపగలరని తెలిపారు.

వచ్చిన గోదావరిజిల్లా నరసాపురం గ్రామస్థులు శ్రీ పుణ్యమూర్తుల తమ్మిరాజు సమర్పించిన విజ్ఞప్తులో గోదావరిపై పోలవరం దగ్గర బ్యారేజి నిర్మిస్తే-పోలవరంనుండి రాజమండ్రికి, రాజమండ్రి నుండి కొనసీమకు నౌకా యాన సౌకర్యం పోతుందనీ, గోదావరి రాజమండ్రి లంకలలోని ఇసుక కోనసీమకు చేరవేయడం దుష్కరమౌతుందనీ, ఆనకట్ట దెబ్బతినటమేకాక రాజమండ్రిలో కోట్లాది రూపాయలతో జరిగే కలప వ్యాపారం దెబ్బతినగలదనీ విన్నవించారు పై విషయాలను శ్రీ మిత్రాకు ప్లానుగీసి చూపారు. కొనసీమ అభివృద్ధి సంఘంవారు కూడా బ్యారేజి దవళేశ్వరంవద్దనే నిర్మించమని విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

శ్రీ మిత్రా సంఘంవారు పోలవరం వెళ్ళారు. (వి. వి.)

నిజాంసాగర్ ప్రాజెక్టు కార్మికుల కోర్కెలు

బోధన్, ఫిబ్రవరి 22

బోధన్, నిమాజాబాద్ సబ్ డివిజనన్ వర్కర్స్ సమావేశం శ్రీ జమీల్ రహమాన్ గారి అధ్యక్షతను ఫిబ్రవరి 12 న అల్లీసాగర్‌లో జరిగింది. రెండువందలమంది కార్మికులు హాజరయ్యారు.

జీతాలు పెంచాలని, పండుగ రోజులు మంజూరు చేయాలని, కార్మికులందరిని పర్మినెంటు చేయాలని, డ్రస్సులు ఇవ్వాలని మొదలగు వాటిపై తీర్మానాలు చేశారు.

తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతమైన నిజాం షుగర్ ప్రాజెక్టుకార్మికుల సమస్యలను పరిష్కారం చేయటంలో జాగుచేస్తున్న ప్రభుత్వాన్ని జరిగి విమర్శిస్తూ యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. వెంకటస్వామి మాట్లాడారు. (వి. వి.)

పెండ్లి కానుక

రేవల్లె తాలూకా రేవల్లె పట్టణ కాపురస్తుడు శ్రీ ముత్తవరపు క్రిష్ణయ్య కుమార్తె శ్రీ ముత్తవరపు పున్నయ్య వివాహ సందర్భంలో పట్టణ యువజన సంఘమునకు వదిరూపాయలు కానుకగా ఇచ్చినారు. యువజన సభ్యులకు ఒక సంవత్సరం చందా కూడా ఇచ్చినారు.

సభలు - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ శిలా శిల్పుల ప్రథమ మహాసభ శ్రీ కోటప్పకొండ క్షేత్రంలో శ్రీ యల్లమంద కోటయ్యకొండ నిత్యదాహ్నాన అన్నసత్రం సమీప ఆవరణయందు మార్చి 1 వ తేదీ ఉదయం 11 గంటలకు జరుగుతుంది. శ్రీ తత్వానంద శిల్పాశ్రమ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ లలితకళా ఎకాడమీ సభ్యులగు శ్రీ చిత్రాయి నాగభూషణాచార్యులు గారు అధ్యక్షత వహించుతారు.

తిరుపతి శ్రీ వేంకటేశ్వర శిల్పకళా శిక్షణ కేంద్ర ప్రిన్సిపాల్ శ్రీ దేవసేనమ్మ జనార్దన్ గారు మహాసభను ప్రారంభించుతారు

కరీంనగర్ జిల్లా వ్యవసాయకార్మికసదస్సు మార్చి 4 న

కరీంనగర్ జిల్లా వ్యవసాయ కార్మిక సదస్సు హుజూరాబాద్ తాలూకా మల్లంపల్లిలో మార్చి 4 వ తేదీన జరుగుతుంది సదస్సు పగలు 12 గంటలకు ఆరంభమౌతుంది. అ సాయంత్రం గొప్పబహిరంగసభ వుంటుంది. వ్యవసాయ కార్మిక కార్యకర్తల సమావేశం యేర్పాటు చేయబడింది. కార్యకర్తలకు వసతి భోజనం యేర్పాట్లు ఉచితం. రాష్ట్ర వ్యవసాయ కార్మికనాయకులు శ్రీసంకు అప్పారావు రాష్ట్ర రైతునంఘ నాయకులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి, డా॥ వెంకటరామారావు పాల్గొంటారు.

శ్రీకాకుళం జిల్లాలో తొలగించిన టీచర్లు : కలెక్టరుకు విజ్ఞప్తి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 20

శ్రీకాకుళం జిల్లాలో, జి. వో. లను తప్పుగా అర్థం చేసుకొన్న కారణంగా తొలగించబడుతున్న ఉపాధ్యాయులను గురించి జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం తరపున శ్రీ మాడ్పు బాలకృష్ణమ్మగారు జిల్లా కలెక్టరుకు ఒక మెమోరాండం సమర్పించారు.

అందులో యిలా వుంది:

ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సును 55 నుండి 58 వరకు పొడిగిస్తూ, తొలగించిన ఉపాధ్యాయులకు, మధ్యకాలం శెలవుగా పరిగణించి వారిని కంటిన్యూ చేయాలని వారికి ఇంక్రిమెంట్లు వగైరా అన్ని హక్కులు వుండునని తెలియజేసి వున్నారు.

ఇటీవల ప్రభుత్వంవారి జి. వో. 3099 (20-11-64) ని చెడుగా అర్థంచేసుకొని తొలగించటం ప్రారంభించారు.

పెక్కులి సమితిలో 55 సం. లు తర్వాత తొలగింపులు ప్రారంభించారు. అది సరికాదని స్వయంగా ఆఫీసుకువెళ్ళి చెప్పినా వినటంలేదు. కొందరిని తొలగించడం మరికొందరికి నోటీసు లివ్వడం జరిగినది.

2. జిల్లాసెలక్షను కమిటీ: సెలక్షను కమిటీ ఏర్పర్చి, పేనల్‌లో ఉపాధ్యాయులను, ఉద్యోగస్తులను చేర్చనందువలన క్వాలిఫైడు ఉపాధ్యాయులను, 6 మాసాల కొకవారి తొలగిస్తూ మరల యిస్తమన్నవారికి పోస్టింగు లివ్వడం లేనివారికి విడిచి పెట్టడం యిదికూడా తొలగించిన తరువాత 15 రోజులనుండే నెలరోజుల వరకు తిరిగి పోస్టింగులు యివ్వనందున ఒక ప్రక్కన జీతనష్టములు, రెండో ప్రక్కన సర్వీసు భద్రత లేక అనేక యిబ్బందులకు ప్రైయిండు టీచర్లు యిబ్బందులకు గురౌతున్నారు.

సమితులనుండి సమాధానము ఎప్లాయిమెంటు కారణమంటున్నారు. ఎంప్లాయిమెంటు వాళ్ళు మా ఇబ్బంది లేదంటున్నారు, కీలక పెక్కడో బోదపడదు.

కనుక పై రెండు విషయములను తమరు సానుభూతితో పరిశీలించి, తొలగించబడిన చేయబడున్న రిటైర్డు ఉపాధ్యాయులను కంటిన్యూ చేస్తూ, జిల్లాలో మిగతాసమితులలో ఇట్టిదర్శనం లేకుండా వుండునట్లు పుత్తర్వులు పంపవలెను. జిల్లా సెలక్షన్ కమిటీని వెంటనే ఏర్పర్చి సెంపరరిగా నున్న అందరు ప్రైయిండు ఉపాధ్యాయులను పర్మనెంటుచేసి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత చేకూర్చవలెను."

కోటబొమ్మాళి సమితి ఉపాధ్యాయ సంఘ సమావేశాలు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 20

శ్రీకాకుళంజిల్లా కోట బొమ్మాళి సమితి ఉపాధ్యాయ సంఘ విస్తృత కౌన్సిల్ సమావేశమూ, పాతపట్నం సమితి ఉపాధ్యాయ సంఘ కార్యకర్తల విస్తృత సమావేశమూ ఇటీవల జరిగాయి. మొదటి సభలో శ్రీ మాడ్పు బాలకృష్ణమ్మ, శ్రీ పి. నాగభూషణరావు, రెండవ సభలో శ్రీ మాడ్పు బాలకృష్ణమ్మ, శ్రీ జి కృష్ణమూర్తి, శ్రీ ఎం. బాసుదేవరావు గార్లు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ పోలీసుల అలక్ష్యం

ఆళ్ళగడ్డ ఫిబ్రవరి 22

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ తాలూకా ఏర్రగుండ్ల గ్రామంలో పెద్ద భూస్వామి, వడ్డీ వ్యాపారి అయిన శ్రీ బంగినపల్లి పోలయ్య పురప్ సాహెబు అనే ఆయన 26-11-64 న తన ట్రాక్టరు నడుపుకు దగా దాని క్రిందపడి బలిఐనందున ఒక వ్యక్తి మరణించగా కడుపునోప్పు అనే ఇద్దరు పేద వాళ్లు గాయపడినారు. బలిఐ గురప్పనడుముదు విరిగిపోయి కర్నూలు జనరల్ ఆస్పత్రిలో 1 నెల 10 రోజులుండి శాశ్వతంగా ఏ పని చెయ్యలేని అశక్తుడుగా విడుదల చెయ్యబడినాడు. కుడుపు నోప్పున్న రొమ్ము ఎముక విరిగినది. పోలీసులకు ఆ అనాదులు రిపోర్టు చెయ్యగా స్టేటుమెంటు తీసుకొన్నారు. ఇన్నాళ్ళయినా శ్రీ పోలయ్యపై అసలు దార్శి సీటు కూడ పెట్టలేదు.

పోలీసుల దారుణమైన ఈ నిర్లక్ష్యం యెడల గ్రామంలోని ప్రజలంతా చాల అసంతృప్తిగా వున్నారు. (వి. వి.)

భాషలపుట్టుపూర్వోత్తరాలు: విజయవాడలో పండితగోష్ఠి

విజయవాడ, ఫిబ్రవరి 22

విజయవాడ హిందీపండితుల ట్రయినింగ్ కాలేజీలో ఫిబ్రవరి 18 న శేదీన శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి అధ్యక్షతను హిందీ, తెలుగు, సంస్కృత పండితులసభ జరిగింది. భావల సంబంధము, దాటి పూర్వోత్తర క్రమగతుల గురించి ఈ సభలో చర్చ జరిగినది. చర్చలలో శ్రీ జమదగ్నిశర్మ, శ్రీ ఏ. వి అమారి, శ్రీ అక్కిపెద్ది సత్యనారాయణ, శ్రీ కోట సుందరరామశర్మ, శ్రీ మూర్తి గంగాధరశాస్త్రి, అధ్యక్షులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ పాల్గొన్నారు. వర భాష జాతీయభాషగా నుండతగదని వారేశ్వరీయ మైన అభిప్రాయాన్ని వెల్లడించారు.

ఆత్మహత్య

ఆత్మకూరు, ఫిబ్రవరి 22

ఆత్మకూరు తాలూకా పిల్లలమర్రి గ్రామానికి చెందిన కాపు కృష్ణయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకొన్నాడు. ఆయన కుటుంబ కలహాలు కారణమని తెలుస్తుంది.

బందరు రేవు అభివృద్ధికి సత్వరచర్యలు

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి హామీ

బందరు, ఫిబ్రవరి 21

బందరు రేవు అభివృద్ధికై, రేవును పరిశీలించడానికి ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వారితోపాటు చీఫ్ ఇంజనీరు శ్రీ పి.టి. మల్లారెడ్డి తదితర ఇంజనీర్ల బృందం మొన్న బందరు విచ్చేసింది. రేవును పరిశీలించడానికి, లాంచీలో దండివిదాటి సముద్రంవరకు వెళ్ళి పరిశీలించారు. వీరికి భారత మెరన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మునుమూరి జగన్నాథరావు, కార్మికులు స్వాగతం చెప్పారు. వారిలో శ్రీ మండలి కృష్ణారావు, శ్రీ నన్నపనేని రాధాకృష్ణారావు వగైరాలు రేవు వివరాలు చూపినారు. తదనంతరం రహదారి బంగాళాలో ఇంజనీర్ల వివరాలలోనూ పోర్టు ఆఫీసర్ల తోను వారు సంప్రదించారు.

వారితో వివరాలు రేవు వివరాలు సంప్రదించి వాటికనుగుణ్యముగా రోడ్డు నిర్మాణానికి "సాయల్ పెన్టు" నిమిత్తము పూనాలేబరేటరికి మట్టి పంపమని ఉత్తర్వులు జారీచేశారు.

ఆ తర్వాత మధ్యాహ్నం సోషల్ వెల్‌ఫేర్ భవనంలో వాణిజ్యసంఘపరి వారిచ్చిన అల్పాహారవిందులో పిల్లాని రేవునుగురించి ముచ్చటించారు.

ఆ రాత్రి 7 గంటలకు టౌన్‌హాల్లో జరిగిన బహిరంగ సభకు శ్రీ విన్నకోట వెంకటస్వామి నాయుడు అధ్యక్షత వహించారు.

మొదట బందరురేవు అభివృద్ధి సంఘం తరపున కృష్ణాజిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ మండలి కృష్ణారావు బందరు రేవు అభివృద్ధికి సంబంధించిన వివరాలలో మంత్రికి ఒక మెమోరాండమును సమర్పించారు.

ఈ రేవు నుండి ఎగుమతులు, దిగుమతులు మూసివేయకుండగా మినరల్స్ అండ్ మెటల్స్ ఎక్స్‌పోర్టు కార్పొరేషన్, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారితో వెంటనే సంప్రదించి, తగిన ఏర్పాటు మంత్రిగారు గైకొనాలని కోరారు. బందరు నియోజకవర్గ పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటస్వామి ప్రసంగించుతూ, బందరు రేవు అభివృద్ధికి కృషిచేయడానికి మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారే స్వయంగా పరిశీలించడానికి వచ్చినందుకు కృతజ్ఞతను చెప్పారు.

మాజీ మునిసిపల్ ఛైర్మన్ శ్రీ నన్నపనేని గోపాలరావుకూడా రేవు అభివృద్ధికి తోడ్పడ వలసిందిగా కోరారు.

తరువాత మంత్రి శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ అభ్యర్థనలన్నింటిని దృష్టిలో వుంచుకొని సత్వర చర్యలు తీసుకొంటామన్నారు.

నేవల్ హార్బర్‌బోర్డు సభ్యులు శ్రీ ఎన్. భక్తవత్సలం వందన సమర్పణతో సభ ముగిసింది. (వి. వి)

బీహార్ పరిశ్రమాభివృద్ధి

[కిషన్ పేజీ తరువాయి]

యేనాయా పేర్లైనా వినవచ్చు ఆర్. ఎస్ ఎస్, రంగంలోకి వస్తున్నది. ఈ ప్రమాదం నానాటికి పెరుగుతూ వుంది

కార్మికుల సమస్యలు

తమ ఉద్యమ నాయకులని చెప్పుకునేవారు యీ విధంగా మజా తగాదాల్లో మునిగి శేలుకు పే మరోప్రక్క నిత్య సమస్యలతో కార్మికులజీవితం నానాటికీదుర్భరమౌతూవుంది

జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నవి.

జీవన వ్యయం సూచికల్లో యెన్ని లోపాలున్నా యీ రాష్ట్రంలోని వివిధ పారిశ్రామిక ప్రాంతాల జీవన వ్యయ సూచికలలో మాత్రం విపరీతమైన పెరుగుదల కన్పిస్తూనే వుంది

వేతన సంఘాలు గనులు, ఉక్కు యినుము పరిశ్రమల పనివారికి తాత్కాలిక భృతిని మంజూరు చేసినా, ఆ పరిశ్రమల్లో పనిచేసే వేలాది కార్మికుల నిజవేతనాలస్థాయి ఇప్పటికే దాలా పడిపోయింది.

అనేక పరిశ్రమలలో కడుపుభరత్వం చెలరేగడమేలేదు, మరి కొన్ని చోట నిర్దిష్టమయిన మొత్తాన్ని మాత్రమే కడుపుభరత్వంగా ఇస్తున్నారు గనులల్లో కడుపుభరత్వాన్ని, వినిమయ వస్తువుల ధరల సూచికతో జతపరిచే పద్ధతి వున్నా, నిర్దిష్ట వ్యవధిలో పదిపాయింట్ల మేరకు ధరలు పెరిగితేమాత్రమే కడుపుభరత్వం పెంచడం జరుగుతుంది. ఇది కార్మికులకు దాలా నష్టదాయకంగావుంది.

గనుల ప్రాంతంలో ఆహార పదార్థాల కొరత దాలా హెచ్చుగా వుంది. తగినన్ని చౌకధాన్యం దుకాణాలులేవు అని వున్నచోట్ల గూడా అవసరమైనంత సరుకు లభించడంలేదు.

బొగ్గు గనుల యజమానులు తమ కార్మికులకు లాభాలపై బోనసు యివ్వడంలేదు.

ప్రభుత్వం, ప్రయివేటు రంగాలల్లో ఉత్పత్తి గనుల మూత జరుగుతున్నవి. కార్మిక సంఘాల హక్కులపై దాడులూ, పనిభారాల పెంపకం మున్మరంగా సాగుతున్నవి.

బరౌనీ, మానె ఉద్రి కర్మాగారంలోనూ పుట్ శీలా రాగి గనుల్లోనూ కార్మికులు బోనస్‌కోసం ఆందోళన చేస్తున్నారు

దాల్మియానగర్ సిమెంటు పరిశ్రమ కార్మికులు కడుపుభరత్వం సమస్యపై పెద్ద పోరాటానికి సన్నాహాలు చేస్తున్నారు జమ్‌షెడ్‌పూరులోనూ యీ సమస్యపై కార్మికుల్లో తీవ్రమైన ఆందోళన వుంది.

ఎ. ఐ. టి. యు. సి. కృషి

ఈ పరిస్థితుల్లో బీహార్ కార్మికవర్గానికి సరైన నాయకత్వాన్ని సమకూర్చి వుద్యమాన్ని సక్రమ పంథాలో పెట్టేటందుకు ఏ. ఐ. టి. యు. సి. అవిరళకృషి గావిస్తున్నది ఏ. ఐ. టి. యు సి అనుబంధ యూనియను యిప్పటికే అనేక పోరాటాలు జరిపి గణనీయమైన విజయాలు సాధించాయి

టాటా బంద్ ఉద్యమ నిర్వహణ కోసం రాష్ట్ర స్థాయిలో సంగ్రామ సమితి యేర్పాటుకు కృషి జరుగుతూ వుంది.

రాష్ట్ర మంతటా గిరి కార్మికులు మార్చి మొదటి రోజేసు బోనస్ దినోత్సవం కోసం సన్నాహాలు చేస్తున్నారు. యస్. సి. డి. సి గనులలో సమ్మె ప్యాలెట్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నవి.

ఏ. ఐ. టి. యు సి. నాయకత్వాన ఐ ఎన్. టి యు సి. మూత తగాదాలకు వ్యతిరేకంగా కార్మికవర్గ సమీకరణ జరుగుతున్నది. కార్మిక వర్గంలో బాసు. ప్రాంతీయ వైషమ్యాలను సృష్టించే విధానాలను గట్టిగా ప్రతిఘటిస్తున్నది.

బీహార్ కార్మిక వర్గానికి ప్రియతమ నాయకులైన కేదార్‌దాస్ (యం. ఎల్. ఏ) అలీ అహ్మద్, బరేన్‌డే, సత్యనారాయణసింగ్ మొదలైన వారి విడుదల కోసమూ, మరి కొందరిపై వారంట్లర్రద్దు కోసమూ ఏ. ఐ. టి. యు. సి. నిరంతర ఆందోళన గావిస్తున్నది.

792 మంది ధాన్యం నిల్వదారుల అరెస్టు

ఉత్తరప్రదేశ్ శాసనసభలో వెల్లడి

లక్నో, ఫిబ్రవరి 22

అహార ధాన్యాలను నిల్వ చేశారన్న ఆరోపణలమీద ఉత్తరప్రదేశ్‌లో యింతవరకు 792 మంది అరెస్టు అయ్యారు. 1925 సార్లు దాడిచేసి 1, 41, 010 క్వింటాల్స్ ధాన్యం పట్టుకొన్నారు. 643 మంది మీద ప్రాసిక్యూషన్ జరిపారు. ఈ విషయం ఉత్తర ప్రదేశ్ శాసనసభలో ఆహార మంత్రి జగ్ మోహన్‌సింగ్ ప్రశ్నోత్తర సమయంలో తెలియ చేశారు.

గత సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో 494 మందిని అరెస్టు చేశామనీ, 98 442 క్వింటాల్స్ ధాన్యం పట్టుబడిందనీకూడా ఆయన తెలియజేశారు

మైనర్ ఇరిగేషన్ పథకాలకు ఎక్కువ నిధుల కేటాయింపు

శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి ఇతోధికం కావటానికి మైనర్ ఇరిగేషన్ పథకాలకు ఎక్కువ మొత్తాలు కేటాయించడం జరగవచ్చునని నేడు లోకసభలో ఆహార శాఖా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సూచన ప్రాయంగా తెలియ జేశారు

శ్రీ ఈశ్వర్ సింగ్, మరికొందరు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా చెప్పారు.

వ్యవసాయోత్పత్తులను పెంపుదల చేసేందుకుగాను మైనర్ ఇరిగేషన్ పథకాలకు నిర్ణయించిన 'సీలింగు'ను హెచ్చించడం జరుగుతుందని అభివృద్ధిమైన కేటాయింపుల వివరాలు బడ్జెటు లోక్ సభకు సమర్పించేటప్పుడు తెలియ చేయటం జరుగుతుందని చెప్పారు.

నత్రజని రసాయనిక ఎరువులను ఈ సంవత్సరం 8 లక్షల టన్నులకు పెంచడానికి సన్నాహాలు చేయాలని ప్రభుత్వం నిశ్చయించిందని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

గత సంవత్సరంలో ఈ ఎరువులను ఒక లక్ష టన్నులు మాత్రమే సప్లయి చేయడ జరిగింది.

గత ఏడాది జూన్ నెలలో సమావేశమైన ముఖ్యమంత్రుల సమావేశం చేసిన సిఫార్సులను పురస్కరించుకొని వంద్లు, కూరగాయలు, పాలు, మాంసం, గ్రుడ్లు చేపలు మొదలగు ఉపాహారాల ఉత్పత్తిని అభివృద్ధి చేయటానికి ప్రత్యేకమైన అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయటం జరుగుతున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

రాష్ట్రస్థాయిలో పరిపాలనా యంత్రాంగంలో గల లోపాల కారణంగా ఆహారోత్పత్తులు పెరగకుండా కుంటుపడటంలేదా అ విధంగా జరుగుతున్నట్లయితే పరిపాలనా యంత్రాంగాలను కట్టుదిట్టం చేయటానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటని శ్రీ పి. వెంకట సుబ్బయ్య ప్రశ్నించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం దానికి సమాధానం చెబుతూ కొంతవరకు శ్రీ వెంకటసుబ్బయ్య చెప్పినది వాస్తవమేనని, ముఖ్యంగా వ్యవసాయాలలో పరిపాలనా యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలలో సంప్రతింపులు జరుపుతూ వున్నదని తెలిపారు.

ఆంధ్ర యూనివర్సిటీ యం. టెక్ ఫలితాలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం 1964 డిసెంబరులో నిర్వహించిన యం. టెక్ డిగ్రీ పరీక్షలలో ఈ క్రింది నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ప్రథమశ్రేణి: 5 మాత్రమే

ద్వితీయశ్రేణి: లేదు.

బర్నర్‌లో ఉత్తీర్ణులు: 1-ఎ

ట్రాన్స్‌ఫోర్డు ఫెనిమోర్‌లో ఉత్తీర్ణులు: 1, 1-ఎ.

ప్రోపెన్ ఇంజనీరింగ్, 4

అల్లానిక్ సింథసిస్‌లో యూనిట్ ప్రోసెస్: 1, 1 ఎ. 2.

న్యూక్లియర్ మెటీరియల్స్ టెక్నాలజీ: 1, 1-ఎ 2 3 4

మౌఖిక పరీక్ష: 1, 1-ఎ, 2 3 4

వెయ్యి బీడీలకు కనీస కూలీగా రు 2-50

కరీంనగర్ జిల్లా కార్మికసంఘసభ విజ్ఞప్తి

కోరుట్ల, ఫిబ్రవరి 22

వెయ్యి బీడీలకు రు 2-50 లు కనీస కూల

రైల్వే ఛార్జీల పెంపుదల అనుచితం

సభ్యుల అభిప్రాయాన్ని ప్రభుత్వం మన్నించాలని శ్రీ కుమారన్ డిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

అనుచితమయిన ప్యాసింజరు రైలుబండ్ల ఛార్జీల పెంపుదల ప్రతిపాదనను సభ్యులు వెలిబుచ్చుతున్న తీవ్ర నిరసన దృష్ట్యానయినా ప్రభుత్వం విరమించుకోవాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి కె కుమారన్ నేడు రాజ్యసభలో డిమాండ్ చేశారు. రోజువారీ కూలీల వేతనాలు పెంచాలని కోరారు

రైల్వేలలో రద్దీ తగ్గకుండా వున్నంత కాలం, మూడవతరగతి ప్రయాణీకులకు అవసరమయిన కనీస సౌకర్యాలను కల్పించనంత కాలం ఛార్జీలను పెంచటం న్యాయంకాదని కుమారన్ అన్నారు

పరసమయిన దరలకు నిత్యావసర వస్తువులు రైల్వే సదుపాయానికి లభ్యం అయ్యేందుకుగాను చౌకదుకాణాలు విరివిగా తెరవాలని కోరారు.

రైల్వే బడ్జెటుపై రెండవరోజు జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులందరూకూడా రైల్వే ఛార్జీల పెంపుదలను వ్యతిరేకించారు.

రైల్వే ఉద్యోగుల సర్వీసు పరిస్థితులను పరిశీలించి తగు సిఫారసులు చేయడానికి ప్రత్యేకంగా వేతనాలబోర్డును నియమించాలని కొందరు డిమాండు చేశారు.

9, 10 సంవత్సరాల సర్వీసు ఉన్న వేలు మంది ఉద్యోగులను నేటికీ పర్మనెంటు చేయలేదని అర్జున్ ఆరోరా విమర్శించారు.

రోజుకు రు 1-25 పైసలు యిచ్చి అమాయక కార్మికుల్ని రోచుకోవటం దురదృష్టకరమని శ్రీ కుమారన్ అందించారు.

రైల్వే బోర్డును రద్దు చేయాలని జనసంఘ్ సభ్యుడు శ్రీ డి. తంగారి కోరారు. స్వయం ప్రపత్తి కల్గిన సంస్థగా రైల్వే లుండాలని సూచించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ దలియా మాట్లాడుతూ ఉద్యోగులకు మేనేజిమెంటులో పాల్గొనే అవకాశాలను పెంచాలని కోరారు.

రోడ్డు రైల్వే రవాణాలమధ్య సమన్వయం అవసరం అని శ్రీ ఎ. డి. మణి తదితరులు కోరారు.

రేపుకూడా ఈ చర్చ జరుగుతుంది.

ఆసియా-ఆఫ్రికా మహాసభలో రష్యా ప్రాతినిధ్య సమస్య

ఇంకా తుదినిర్ణయం జరగలేదని స్వరణ్ సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

అల్జీర్స్‌లో జరుగనున్న ఆసియా-ఆఫ్రికా దేశాల మహాసభకు రష్యాను ఆహ్వానించాలని భారతదేశం ప్రతిపాదించిన ఆ విషయమై ఇంకా తుది నిర్ణయం జరగలేదని భారత విదేశాంగశాఖ మంత్రి స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో అన్నారు.

కార్తాలో జరిగిన మహాసభ సన్నాహక సమావేశంలో రష్యాను ఆహ్వానించాలని భారత ప్రతినిధివర్గం స్వష్టంగా చెప్పిందని శ్రీ ఎ. డి. మణి మరికొందరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సోవియట్ యూనియన్ భూభాగం ఆసియాలో వుండటం, వలస విధానాన్ని జాతి వివక్షతను వ్యతిరేకించి పోరాడటంలో ఆ దేశం నిర్వహించిన పాత్ర అనేకమందుకు నది కావటం దృష్ట్యా రష్యానుఆహ్వానించాలని భారతదేశంలో కోరిందని అన్నారు.

"మహాసభకు ఇప్పటికే తాత్కాలిక ఎజెండా తయారయ్యింది. మహాసభలో ఆసియాదేశాలన్నీ పాల్గొనవచ్చు. భారతప్రతినిధి వర్గంలో ఎవరు వుండాలో ఇంకా నిర్ధారణ కాలేదు మిత్రుల మీద కొందరు ఆసక్తికల్గి, పార్లమెంటుసభ్యులుమన ప్రతినిధివర్గంలో వుంటారా అని స్వరణ్‌సింగ్ చెప్పారు.

మహాసభ తాత్కాలిక ఎజెండాను రూపొందించేటప్పుడు ఐ. రా. స. శాంతిదళాల అర్థం గురించే విషయంలో ఇప్పుడున్నంత తీవ్ర వాగ్వివాదాలు లేవన్నారు. ఐ. రా. స. సుబలపర్చాలనే ధోరణి అందరిలోనూ వున్నట్టు మజ్యం దని చెప్పారు. ప్రపంచ పరిణామాల క్రమగుణంగా ఐ. రా. స. ప్రణాళిక మారాలని అందరూ అభిప్రాయ పడ్డారన్నారు.

శ్రీ టూపేషిగుప్తా అడిగిన ప్రశ్నకు సమాధానం. చెబుతూ వలసవిధానం, జాతీయ విముక్తి, వర్ణ వివక్షత నిరాయుధీకరణ విషయంలో భారతప్రభుత్వ వైఖరి సుస్పష్టమేనని అన్నారు వలసవిధానం, జాతివివక్షతకు వ్యతిరేకంగానూ శాంతి నిరాయుధీకరణ కోసంమా పోరాటే కష్టములను బలపర్చాలనేదే మన వైఖరి అని స్పష్టం చేసారు.

మహాసభలో చైనా పాలుకుబడిని తగ్గించే దృష్టితో భారతదేశం రష్యాను ఆహ్వానించాలని కోరుతున్నదనటం అనుచితమని అన్నారు

ఒకవైపు పోటీగా మరొకరిని తెచ్చే దృష్టితో భారతదేశం రష్యాను ప్రతిపాదించలేదు భూగోళరీత్యానూ, దార్శనిక కారణాలవల్లనూ సోవియట్ యూనియన్‌ను ఈ మహాసభకు ఆహ్వానించాల్సివుంది అని ఆయన స్పష్ట చేశారు. ఒకవైపు పోటీగా మరొకరిని తెచ్చేదానికి మన కార్యమీదకంటే నిలబడటం నేర్చుకోవాలి అని చెప్పారు.

పాకిస్తాన్‌లో మైనారిటీ మతస్థులపై సాగుతున్న దమనకాండను మహాసభ దృష్టికి తెస్తారా? అని అడిగిన ప్రశ్నకు రెండుదేశాల మధ్యగల సమస్యలను మహాసభ ముందు తేరదలచలేదని అన్నారు.

అల్జీరియాతో భారత్ సంబంధాలు బాగున్నాయని చెప్పారు.

నెహ్రూ హామీలకు శాసన రూపం

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ, ముఖ్యమంత్రులసమావేశాల్లో అభిప్రాయప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

భాషా సమస్యపై నెహ్రూ హామీలకు శాసనరూపం కల్పించే నిమిత్తం అధికార భాషా చట్టాన్ని సవరించాలని నే డిక్కడ జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం, ముఖ్యమంత్రుల సమావేశం అభిప్రాయాన్ని వ్యక్తీకరించాయి.

అన్ని రాష్ట్రాలలోనూ త్రిభాషా సూత్రాన్ని సమర్థవంతంగానూ చిత్తశుద్ధితోను అమలు జరపాలని కూడా ఈ సమావేశాలు స్పష్టీకరించాయి

ఇంగ్లీషు హిందీ రెండు భాషలు కేంద్రంలో అధికార భాషలుగా పుండేపరిస్థితిపై నేటి రాత్రి జరిగిన ముఖ్యమంత్రుల సమావేశ చర్చలలో పూర్తి ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ఈ చర్చలు రెండు గంటలపాటు జరిగాయి.

అఖిలభారత పోటీపరీక్షలు అన్నిప్రాంతీయ భాషలలో జరిపే విషయమైన కూడా ఈ రెండు సమావేశాల్లో చర్చించారు.

అఖిలభారత పోటీపరీక్షలలో రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే నిమిత్తం కోటా పద్ధతి ప్రవేశ పెట్టాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భావించింది.

కాని ముఖ్యమంత్రుల సమావేశంమాత్రం విభిన్నాభిప్రాయం ప్రకటించింది.

కోటా పద్ధతిని అమలు జరపడంలో రాజ్యాంగ రీత్యాను, తదితర సంబంధమైన చిక్కులు ఉత్పన్న మౌతాయని ముఖ్యమంత్రులు సమావేశంలో కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు పేర్కొన్నారు.

ముఖ్య మంత్రుల సమావేశంలో భాషా సమస్యపై తొమ్మిది రాష్ట్రాల ముఖ్యమంత్రులూ కేరళ గవర్నరూ ప్రసంగించారు ఈ చర్చలను ప్రధాని రాత్రి పొద్దుపోయేదాకా కొనసాగించారు.

హిందీయేతర ప్రజానీకానికి నెహ్రూ యిచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చబడతాయని ప్రధాని రాత్రి తన ప్రసంగంలో పునరుద్ఘాటించారు.

దక్షిణాదిలో ఇటీవల జరిగిన హిందీ వ్యతిరేకోద్యమంలో పాలిక వ్యతిరేక శక్తుల పాత్రను ఆయన నిరసించారు.

విద్యార్థుల కార్య కలాపాలను ప్రస్తావించి దీని విషయమై పరిశీలనకు ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసే విషయాన్ని ఆలోచిస్తానని చెప్పారు

కలకత్తాలో హిందీ ఉద్యమాలు కూడా చూడాలన్న దోరజీ వాలా ప్రయోజకరమైనదని ఆయన అన్నారు. ఇలా టి విషయాలలోముఖ్యమంత్రులు ఒకవేళ ప్రజల ఆదరాభిమానాలను కోల్పోవలసి వచ్చినప్పటికీ నిరసించాలన్నారు

నేటి చర్చలలో శ్రీయుతులు కె. వి. సేన్, వి. సి. నాయక్, డి. సి. మిశ్రా, యం భక్తవత్సలం, కె బ్రహ్మానందరెడ్డి, బల్వంతరాయ్ మెహతా, మోహన్‌లాల్ సుఖాడియా, సదాశివ త్రిపాఠీ, కె. వి. పాపిహ్లా పాల్గొన్నారు

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రసంగిస్తూ ఇటీవల మద్రాసులోజరిగిన హిందీ వ్యతిరేక ఆందోళనను గురించి వివరించారు. దక్షిణాది ప్రజల భయసందేహాలను వివరించి, నెహ్రూ హామీలకు శాసన రూపం కల్పించే నిమిత్తం అధికార భాషా చట్టాన్ని సవరించాలని కోరారు. మద్రాసు న్యాయమూర్తులు రూపొందించిన సవరణ కూడ ఈ చర్చల సందర్భంలోచర్చలకు వచ్చింది. రాష్ట్రాలన్నీ హిందీని పూర్తి అధికార భాషగా వుండాలని కోరేయత్నంతూ, ఇంగ్లీషును సహభాషగా కొనసాగించాలని తీర్మానం కోరుతూంది.

హిందీరాష్ట్రాల ముఖ్యమంత్రులు, శ్రీయుతులు మిశ్రా, పాటీలతోసహా దక్షిణాదిప్రజల అపోహలను తొలగించవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు. ఇందుకు అవసరమైన చట్టబద్ధమైన రక్షణలను కల్పించాలని కోరారు.

ఇదే సమయంలో హిందీయేతర రాష్ట్రాల హిందీ ప్రచారానికి అవసరమైన సహకార్యలూ తీసుకోవాలని శ్రీ పాటీల్ నొక్కి చెప్పారు.

పాఠశాలలో త్రిభాషా సూత్రాన్ని అమలు జరిపే విషయంలో ప్రధానంగా దక్షిణాదిలో హిందీని నేర్చే రీతిగానే ఉత్తరాదిలో దక్షిణాది భాషనుకూడా పాఠశాలలో బోధించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, ముఖ్యమంత్రుల సమావేశాలు భావించాయి.

సమావేశ అభిప్రాయాలన్నింటినీ క్రోడీకరించి ముసాయిదా తీర్మానం తయారు చేసే బాధ్యతను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 5 గురు సభ్యులతో ఒక ఉపసంఘానికి నియమించింది.

ఈ ఉపసంఘం నేటి అర్ధ రాత్రివరకూ రెండుసార్లు సమావేశమైంది.

ఈ ఉప సంఘ సభ్యులుగా శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, యు. యన్. దేబర్, సి. సుబ్రహ్మణ్యం, యన్. నిజలింగప్ప, డి. పి మిశ్రా నియమితులయ్యారు.

మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రసంగం

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా మాట్లాడుతూ హిందీభాషా రాష్ట్రాలు రాష్ట్రాభివృద్ధిలోనూ కేంద్రం స్థాయిలో జరిపే వ్యవహారాలలో హిందీని ఉపయోగించుకోవడానికి అవరోధం లేదంతవరకూ నెహ్రూ హామీలను తలబడ్డుచేసే విషయంలో ఒక నిర్ణయం కి రావడం కష్టం కాదన్నారు

దక్షిణాదిలో హిందీ ప్రచారానికి ప్రయత్నమే మీ జరగలేదనే అభిప్రాయం ఉత్తరాది రాష్ట్రాలకు ఉన్నదని దీనిని తొలగించేందుకు దక్షిణాది రాష్ట్రాలు కృషిచేయాలని అన్నారు త్రిభాషా సూత్రాన్ని అన్ని రాష్ట్రాలలోనూ అమలు పరిచే దుష్ట చిత్త బుద్ధితో ప్రయత్నం జరగాలన్నారు

హిందీయేతర రాష్ట్రాలలో మాతృభాషతో పాటు తప్పనిసరిగా హిందీ, ఇంగ్లీషు నేర్చాలని. హిందీ రాష్ట్రాలు హిందీ, ఇంగ్లీషుతో పాటు సంస్కృతం కాక మరో భారతీయభాష నేర్చాలని అయన అన్నారు

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కోటాపద్ధతిని ప్రవేశ పెట్టాలని ఆయన అన్నారు

శ్రీ మిశ్రా అభిప్రాయాలను సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రులు స్థూలంగా హర్షించినట్లు తెలుస్తున్నది.

కార్మేల్ ప్రధాని శ్రీ పాటీల్ ప్రసంగిస్తూ అనేక హిందీయేతర రాష్ట్రాలలో హిందీ చాలా సంతోషకరంగా అభివృద్ధి పొందిన దృష్ట్యా నెహ్రూ హామీలను పురస్కరించుకొని ఇంగ్లీషు సహభాషగా కొనసాగాలన్నారు. దేశ ఐక్యతకు భంగం కలిగేవిధంగా ఎలాంటి చర్యనూ చేపట్టరాదని ఆయన అన్నారు.

ఆదార్య వినోబాభావే తనకు రాసిన ఉత్తరాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. పి నాయక్ కమిటీముందు ఉంచారు.

హిందీయేతర రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దడానికి పట్టే ప్రయత్నమూ జరగరాదని శ్రీ వినోబా ఈ లేఖలో పేర్కొన్నారు.

నెహ్రూ హామీలను చట్టబద్ధం చేసే దుష్ట దాపోదట్టాన్ని సవరించాలన్న సూచనను శ్రీయుతులు మొరార్జీదేశాయ్, యు యన్ దేబర్, సి. సుబ్రహ్మణ్యం, యన్ నిజలింగప్ప, డి, పి మిశ్రా నియమితులయ్యారు.

రాజమండ్రిలో వృద్ధకాంగ్రెసేవాది నిరాహారదీక్ష విరమణ

రాజమండ్రి, ఫిబ్రవరి 23

హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంగా, మద్రాసు తదితర ప్రాంతాలలో జరిగిన దుర్ఘటనలకు నిరసనగా 10 రోజులనుండి నిరాహార దీక్ష సాగిస్తున్న వృద్ధ కాంగ్రెస్‌వాది శ్రీ పాల కోదేటి సూర్యప్రకాశరావు నేడు తన దీక్షను విరమించారు.

మద్రాసులో 12 కుల రూపాయల విదేశీ బంగారం స్వాధీనం

ముగ్గురి అరెస్టు

మద్రాసు, ఫిబ్రవరి 23

కేంద్ర ఎక్సయిజ్ అధికారులు నిన్న మద్రాసులో కొన్ని ఇళ్ళపై దాడిచేసి సుమారు 12 లక్షల రూపాయల విలువచేసే దొంగ బంగారాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

ఈ సందర్భంలో ఒక ఎక్సయిజ్ అధికారి మాట్లాడుతూ ఒక్కొక్కటి పదితులాలబరువు కలిగిన 949 బంగారపు కడీలను ఈ దాడులలో స్వాధీనం చేసుకోవటం జరిగి దని, వీటన్నిటిపైన విదేశీ గుర్తులు గలవని వెల్లడించారు.

ఈ సందర్భంలో ముగ్గురిని అరెస్టు చేయటం జరిగింది.

ఈ విషయంలో ఇంకా దర్యాప్తు జరగవలసి వుందని తెలుస్తున్నది.

మలేషియాలో ప్రతిపక్ష పార్టీపై నిర్బంధ కాండ

కౌలాలంపూర్, ఫిబ్రవరి 22

మలేషియాలోనిప్రతిపక్షమైన సోషలిస్టు ఫ్రంట్ పాయుపతి తిరుగుబాటు లేవదీయడానికి కుట్ర పన్నుతున్న దన్న ప్రభుత్వ ఆరోపణను నేడు ఆ పార్టీ ఖండించింది.

గతమాసంలో టుంకూప్రధానమంత్రి ప్రతిపక్షనాయకులను అరెస్టు చేసింది, ఈ అరెస్టులకు నిరసనగా ప్రదర్శనలుజరపడానికి ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో కౌలాలంపూర్‌లో మరణదండ జరిగిన సందర్భంగా మరో 8 గురిని అరెస్టు చేశారు.

సోషలిస్టు ఫ్రంట్ నాయకుల నిర్బంధాలను పురస్కరించుకొని సాగిన ఆందోళన సందర్భంగా నేడు మరో 35 మంది ప్రతిపక్షసభ్యులతోసహా 165 మందిని రిమాండ్ చేశారు.

దుర్గాపూర్ మహాసభకు కేంద్రం చేసిన ఖర్చు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

దుర్గాపూర్ కాంగ్రెసు మహాసభల సందర్భంలో కేంద్రప్రభుత్వపు వివిధ మంత్రిత్వ శాఖలు ఎంతెంత మొత్తాలను ఖర్చు పెట్టాయో తెలియజేస్తూ ప్రధానమంత్రి సభలో ఒక ప్రకటన చేయాలని రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేషగుప్తా కోరారు.

మహాసభ కోసం ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్ నిర్మాణానికి, తిరిగి దానిని తీసివేయడానికి ఎంత ఖర్చు అయ్యిందో కూడా తెలపాలన్నారు.

జెక్ ప్రధాని భారత్ ఆగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

జెకోస్లోవేకియా ప్రధాని జోసెఫ్ లీవార్ట్ దంపతులు, జెక్ విదేశాంగ మంత్రి, కొంత మంది అధికారులు భారతదేశ పర్యటనకు వచ్చే నెల 3 న వస్తారు. వారిని వాలం విమానాశ్రయం నుండి రాజధానిలో రాష్ట్రపతి భవనానికు తీసుకు వస్తారు. మార్చి 8 న జెక్ ప్రధాని శ్రీ నెహ్రూతో కలుసు కుంటారు.

ఢిల్లీ చేరుకొన్నాక, అగ్రాకు వెళ్ళి తాజ్ మహల్‌ను దర్శిస్తారు. తదుపరి జైపూరుకు, బొంబాయి, తదితర పట్టణాలు కూడా చూస్తారు.

కలకత్తాలో పోలీసు లాఠీ ఛార్జీ

ఫలితంగా కొందరికి గాయాలు

కలకత్తా, ఫిబ్రవరి 22

హౌరా బ్రిడ్జ్‌వద్ద ప్రభుత్వ బస్సులను తగులబెట్టినందర్భంలో పోలీసులు 51 మందిని అరెస్టు చేశారు, ఇక్కడ జరిగిన ఒక బస్సు ప్రమాదంలో ఒకరు దవిపోవడంతో యీ బస్సులను తగులబెట్టారు.

ప్రభుత్వ బస్సులను తగులబెడుతున్న వలంటు చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చేశారు. ఈ లాఠీ ఛార్జిలో 31 మంది గాయపడ్డారని, 11 మంది పోలీసు అధికారులను యిటుకరాళ్ళతో కొట్టగా గాయపడ్డారని తెలిసింది. అదుపులోకి వచ్చాక పరిస్థితి మామూలుగా వుంది.

ఈ సంఘటనను గురించి పత్రికా విలేకరులతో బెంగాల్ శాసనసభలో ప్రస్తావించగా రోడ్డు రవాణా మంత్రి కుమార్ ముఖర్జీ, రోడ్డు దర్యాప్తులవల్ల పోలీసులు లాఠీఛార్జి చేయవలసి వచ్చిందని చెప్పారు.

యన్. జి. వోలకు పేకమిషన్

(2 వ పేజీ తరువాయి)

నగరాల్లో స్థానిక విశిష్టతల్ని సంపూర్ణం ఏర్పాటు చేయబడితే, రాష్ట్ర విశిష్టతల్ని సంపూర్ణంగా ఏర్పాటుచేయబడింది.

పారిశ్రామిక ఎస్టేట్లలోని యూనిట్లనుకేటాయించినవిధానాన్ని ప్రవేశపెట్టాలనేప్రతిపాదనను స్వాగతిస్తూంటాయంగా పరిగణించబడుతుంది. ఏవరాలు రూపొందించబడుతున్నాయి. హైదరాబాదు పరిసరాలలోను, జిల్లా, తాలూకా ప్రధాన నగరాలలోను, పట్టణాలు తగిన స్థలాలను సంపాదించి ఇంకొక్కవగా పారిశ్రామిక ప్రాంతాలను ఏర్పరచి, వాటికి రోడ్లు నీరు విద్యుత్శక్తి వగైరా సౌకర్యాలను సమకూర్చి, తద్వారా వాటిని అభివృద్ధి పరచాలని అనుకుంటున్నాం. అభివృద్ధి పరచిన తర్వాత పరిశ్రమలను నెలకొల్పేందుకై ఈ ప్రాంతాలను స్వంత పొలములో పరిశ్రమలను ఏర్పాటుచేయగలిగిన వారికి ఇవ్వాలని వున్నది

వ్యవసాయం

వ్యవసాయ పరిశోధన, విస్తరణ వగైరా వివిధ పథకాలను కొనసాగించటంతోపాటు వ్యవసాయాలకు అవసరాలకు తగ్గట్టు నూనెగింజలు, మందబారచెక్కలు, ప్రత్తిలాంటి పప్పుధాన్యాల ఉత్పత్తిని అభివృద్ధిపరచేందుకై అవసరమైన ఏర్పాట్లను మరింత తీవ్రంగా కొనసాగించగలిగింది. తీవ్ర వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమం ఇప్పుడు 18 నిర్దిష్ట జిల్లాలకు విస్తరించబడింది. నాగార్జున ప్రణాళికలో మిగతా 7 జిల్లాలకు కూడా వ్యాపిస్తుంది. తీవ్ర మెటవేషన్ కై ఒక మచ్చుతకు ప్రాంతం కింద పరిగణించి, పప్పుధాన్యాలు, ప్రత్తి, వేరుశనగలాటి మెట్ట పంటల ఉత్పత్తిని వర్షాధార తక్కువగా వుండే మెరక జిల్లాల్లో అధికం చేసేందుకై ఈ ఎకరం ప్రయోగాత్మకంగా రూపొందించబడింది. ఇదంతా మూలంగా కాని, జనరేషంట రాబడి సూచికి 16.5 పాళ్ళు పెరిగింది.

వ్యవసాయ ఉత్పత్తి ప్యాక్టరీకోసమున్న పరిశ్రమలను ఉత్పత్తికై అనేక పథకాలు పరిశోధన కేంద్రాల్లో, ప్రయోగపు పరిశ్రమల అభివృద్ధి కేంద్రాల్లో, రైతుల పొలాల్లోని రికార్డు పరిశ్రమ కేంద్రాలలో అమలు జరుపుతున్నారు. నైట్రోజన్ ఎరువులకు బదులు గానూ పొటాష్ ఎరువులు పెట్టి రైతుల్ని ప్రోత్సహించటం జరిగింది. ఒక్క ఆహార పంటల విషయంలోనే ఎరువుల వాడకం లక్ష్యం ఈ ఏడాదికి, కనీసం ఏడాదికి, వచ్చేసరికి, కనీసం 55 లక్షల టన్నులు 80 లక్షల టన్నులు దేశంలో తిరుగు పంటల ఎరువులు ఇప్పుడు హెక్టరుకు 6 కిలోగ్రాములు దాకా వుంది. ఇప్పుడు రూ 125 కోట్లు మన రాష్ట్రంలోనే ఖర్చు అవుతోంది.

ఈ మొత్తం తక్కువేనని వాదనలు లేకపోలేదు సమీప భవిష్యత్తులో సమీప భవిష్యత్తులో సమీపంలో వ్యవసాయానికి, కీలకమైన పప్పుధాన్యాలు రైతులు వ్యక్తిగతంగా వాటిని అందజేసే నిమిత్తమే సమకూర్చుకుంటే ఏ పరిస్థితి రూపొందుతుందో అరిగే అభివృద్ధిని బట్టి కార్యక్రమాలు పట్టి రైతులు చూపే ఉత్సాహం బట్టి అదనపు మొత్తాలను సమకూర్చటం జరుగుతుంది.

వ్యవసాయక సాంకేతిక విజ్ఞానపు అభివృద్ధికోసం 1972 లో ఆంధ్ర ఎడేష్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయబడి 1964 జూన్ 12 నుంచి మొదటి వైస్‌ఛాన్సలర్ పదవీ స్వీకారంతో విశ్వవిద్యాలయపు పని ప్రారంభమయ్యింది.

చిన్నరకం నీటిపారుదల: కొత్త ప్రాంతాలకు నీటిపారుదల సమకూర్చుట లో చిన్న నీటి వనరుల్లో గానూ ఉపయోగపడుతూ ప్రతి సంవత్సరం క్రొత్త సుమారు 5000 కొత్త బావులుగాని, గొట్టపు బావులుగాని నిర్మించబడుతున్నాయి. ఇటీవల వచ్చేమిద 1964-65 లో, 1965-66 లో వరుసగా 5 990 మంపు పెట్టను 5 625 మంపు పెట్టను సవ్యయిచేయాలని సంకల్పించబడింది. అలవ్యవపు చెల్లింపుల వద్దతిని ఎంపు పెట్టను విధిగా కాపే విషయమై వ్యవసాయశాఖ ఆలోచిస్తోంది.

చిన రేవులు: మన దీర్ఘ కోస్తాప్రాంతపు అనేక చిన్న రేవుల అభివృద్ధి విషయం ప్రభుత్వపరిధిలోవుంది. పరిశీలనలో, ముఖ్యంగా దెత్తళ్ళ దొరక్కపోవటంవల్ల ఏమంత అభివృద్ధి సిద్ధించలేదు ఇవి ఇప్పుడు రక్షణమంత్రిత్వశాఖ ఇప్పుడు రక్షణమంత్రిత్వశాఖ ఇప్పుడు రక్షణమంత్రిత్వశాఖ

విజయవాడకు ఇదే రాక!

వచ్చేవారమే ప్రదర్శనల ప్రారంభం!!

ఆసియాలోకెల్లా బ్రహ్మాండమైన సర్కస్!!!

★ గ్రేట్ ★

ఓరియంటల్ సర్కస్

గాంధీనగరం :: జింఖానాగ్రౌండ్‌లో

5-3-65 శుక్రవారం

రాత్రి గం॥ 8-30 ఆటతో ప్రారంభం!

6-3-65 నుండి రోజూ 2 ఆటలు

సా॥ 6-30, రా॥ 9-30

ఆదివారం, పండుగలకు సా॥ 3-00 మ్యాటినీ ఆటకూడా కలదు.

అడవి జంతువుల ట్రెయినింగులో ఆరితేరిన ఏకైక ఆంధ్రుడు

ప్రొఫెసర్ కేశవరావు

ఎరీనాలో ఒకేసారి 16 సింహములు, పెద్ద పులులచేత అనేక రకములైన ప్రదర్శనములు చేయించెదరు.

200 మంది అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన కళాకారులు సుశిక్షితమైన 9 ఏనుగులు, 35 సింహములు, అనేక పెద్ద పులులు, 20 గుఱ్ఱాలు, 4 ఎలుగు బంట్లు, మొదలగునవి పాల్గొనును. మేనులు గగుర్పాటు కలిగించే అనేక సాహస కార్యములు ఇదివరకు మీరు కనీ వినీ ఎరుగని అనేక అత్యద్భుత ఫీట్లతో

"ఓరియంటల్" సర్కస్

మిమ్ములను ఆనందింపచేయుదురు

వచ్చేపదేండ్లలో మరో 50 నూలు మిల్లులు

ప్రణాళికా సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ప్రభుత్వ, సహకార రంగాలలో వచ్చే పదేండ్ల వ్యవధిలో మరో 50 వత్తినూలు మిల్లుల యేర్పాటుకు ప్రణాళికా సంఘం సూత్రప్రాయంగా తన అమోదాన్ని తెలియజేసింది.

అద్భుంగా లాభపాటి దృష్టితో ఈ మిల్లులు అయిదింటిని ప్రభుత్వ రంగంలో యేర్పాటు చేయాలని ప్రణాళికా సంఘం ప్రభుత్వానికి సిఫార్సుచేసింది.

ఈమిల్లులను యేయే రాష్ట్రాలలోయేర్పాటు చేయవలసిందీ వాటి ఆర్థికావసరాల వివరాలను ఆ తదుపరి నిర్ధారణ చేస్తారు.

బ్రిటన్ సైనికవ్యయం

తల ఒక్కింటికి రు 520 లు

లండన్, ఫిబ్రవరి 28

బ్రిటన్ 1965-66 సంవత్సరంలో యుద్ధావసరాలకు 212 కోట్ల 5 లక్షల పౌనులను సైనికావసరాలకు ఖర్చుచేస్తున్నది.

బ్రిటన్‌లో ఒక్కొక్క వ్యక్తి మత్తు పానీయాలకు, ధూమపానానికి ఖర్చుచేస్తున్న దానికంటే, ఇది కొద్దిగా తక్కువగానే వుంటుందని ప్రభుత్వవర్గాలవారు వాదిస్తున్నారు.

బడ్జెట్

(5 వ పేజీ తరువాయి)

నిపాదులను రూపొందించేముందు అందరికీ తమ దృక్పథాలను తెలియజేసేందుకు తగిన అవకాశాలను సమకూరుస్తుంది.

ఆర్థిక సంక్షోభం, నాల్గవ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం వివేదించిన విజ్ఞప్తి పత్రపు ప్రతులు గౌరవసభ్యులకు అందజేయబడినవి నాల్గవ ప్రణాళికా కాలంలో మన బాధ్యతలను నిర్వర్తించుకొనేందుకు వీలుగా కేంద్ర రిసోర్సుల ద్వారానూ, ఇంకెక్కువ కేంద్రగ్రాంట్ల ద్వారానూ కేంద్రంనుంచి ఆదనపు ఆర్థిక సహాయం మనకు లభించాలనే విషయాన్ని ఉద్ఘాటించాం. రెండవ, మూడవ ప్రణాళికల కాలంలో మన రాష్ట్రంలో పన్నుల విషయంలో జరిగిన బృహత్ కృషిని ఆర్థికసంఘం మెచ్చుకొని, రాష్ట్ర సరిక్రమల రంగంలో, సాంఘిక సేవావసరాల విషయంలో వెనుకబడివున్నదనే విషయాన్ని గుర్తించి, ఆవిధాలా, ఇతర ముడిపదార్థాలు లభించడంలో రాష్ట్రానికున్న విస్తారవనరులను పూర్తిగా, సరిగా వినియోగించుకోవడం అవసరమని భావిస్తుందని అనుకుంటున్నాం. ఏప్రిల్ మాసాంతంలో ఆర్థికసంఘంతో చర్చలు జరుగుతై. మన అవసరాలను మరింత సమర్థించే రీతిని గౌరవ సభ్యులు ఏమైనా సూచనలుచేయవలసిందని ఆహ్వానిస్తున్నాను.

బ్రిటన్‌లో దిగుమతి సుంకాలపై సర్చార్జి తగ్గింపు

లండన్, ఫిబ్రవరి 28

బ్రిటిష్ ప్రభుత్వం ఇటీవల పారిశ్రామిక సరుకుల దిగుమతులపై విధించిన 15 శాతం సర్చార్జిలో 5 శాతం తగ్గించింది. ఇది ఏప్రిల్ 27 వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది.

ఈ సర్చార్జి కామన్వెల్త్ దేశాల తీవ్రవిమర్శలకు గురియైన సంగతి పాఠకులకు విదితమే.

జాతి జనుల మనసులు చూ గొన్న

4 వ వారం దోస్తి



సరస్వతి - విజయవాడ: పూర్ణా - వైజాక్ విజయ - రాజమండ్రి

నేటినుండి: విజయమహల్ - నెల్లూరు, లిటిల్ నాట్‌బిగ్ - గుంటూరు

యస్ ఆర్ కె పాండురంగా - భీమవరం

త్వరలో:

కాకినాడ, ఏలూరు, తెనాలి, మచిలీపట్టణం, విజయనగరం మొ॥

— రాజశ్రీ రిలీజ్.

ఇప్పటి అక్షరజ్ఞ సంవత్సరం కాలాన్ని వ్యర్థ చేసుంది!

పిల్లల చదువుల విషయంలో అక్షరజ్ఞ ఎంతమాత్రం పనికిరాదు అందుకే

'శ్రీ గిరిజా గైడ్సు' తో

మీ పిల్లల చదువులను తక్కదిద్దండి, గుర్తుపేనినట్లు, ఈ తరగతి నుండి పై తరగతికి వెళ్ళేలా చూడండి!

'శ్రీ గిరిజా గైడ్సు'

3, 4, 5 తరగతులకూ, ప్రతి తరగతికి అన్ని సబ్జక్టులలో ఉత్తమమైనవి.





విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ 4 - ప్రధాన సంపాదకులు: పేటి కూడ బిలరామమూర్తి.